నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
సోమవారం 8-7-2024 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



# ఘనంగా జగన్నాథుని రథయాత్ర



**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర విశాఖలో కన్నుల పండుగలా సాగింది. భారీ ఎత్తున హాజరైన భక్తులతో రథయాత్ర శోభాయమానంగా జరిగింది. శ్రీ జగన్నాథ ధామ్ పూరితో జరిగే ప్రపంచ ప్రఖ్యాత రథో యోర్తాను ఆల్ ఇండియా రేడియో సమీపంలోని దసపల్లా హిల్స్‌లోని శ్రీ జగన్నాథ దేవాలయం ప్రాంగణం నుండి నగరంలోని పూర్వ సామాజిక సాంస్కృతిక సంస్థ ఉత్కల్ సాంస్కృతిక సమాజ్ అత్యంత వైభవంగా నిర్వహించింది. జగన్నాథుడు, బలభద్రుడు మరియు దేవి సుభద్ర దేవతలను ఆలయ గర్భగుడి నుండి రంగురంగుల పూలమాలలతో అలంకరించబడిన రథం వద్దకు పహండి బిజే అనే ఆచారంలో తీసుకువెళ్లారు. సమాజ్ అధ్యక్షుడు నాయక్ గజపతి మహారాజ్ పాత్రను ధరించి వేదికను తుడిచిపెట్టారు. రాజు కూడా భగవంతుని సేవకుడని సూచించే రథంను అందంగా తీర్చిదిద్దారు. చిల్డ్రన్స్ ఎరీనా, మిలీనియం బంక్, ఎయు అవుట్ గేట్, చిన్న వాల్టెయిర్, ఈస్ట్ పాయింట్ రైల్వే గెస్ట్ హౌస్, వుడా పార్క్ మరియు శాంతి ఆశ్రమం మీదుగా లాసన్స్ బే కాలనీలోని గుండిచా ఆలయం వరకూ భక్తులు రథాన్ని లాగారు. హరిబోల్ మరియు సంకీర్తన్ మరియు భక్తి సంగీతంతో దారి పొడవునా భక్తులు భక్తి శ్రద్ధలతో జగన్నాథుడిని ఆరాధించారు. 15 జూలై 24 వరకు గుండిచా ఆలయంలో దేవతలను ఆరాధిస్తారు. బహుద యాత్ర అని పిలువబడే ప్రధాన ఆలయానికి తిరిగి వస్తారు. సోమవారం నుండి ప్రారంభమయ్యే ఈ రోజులలో జాతి ఒడియా రసాలను నైవేద్యాలలో భాగంగా ప్రతి రోజు రాత్రి అన్న ప్రసాదం దానం చేస్తారు. వచ్చే ఈ మిగతా 2లో

# జగన్ ఇంద్ర భవనానికి కరెంట్ షాక్

## -రూ.60 లక్షలు కట్టాలని నోటీసులు -రోజుకు 2 వేల యూనిట్‌లు వాడకం అంటా -నోటీసులు ఇచ్చిన ఏపీ ఈపీడీసీఎల్ -లబోదిబోమంటున్న ఏపీ టూరిజం



**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్ విశాఖలో నిర్మించిన ఇంద్రభవనానికి కరెంట్ షాక్ తగిలింది. ఇప్పటికే అధికారం కోల్పోయే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న జగన్ మెహన్ రెడ్డికి ఈ కరెంట్ షాక్ మరింత అప్రతిష్ట పాలు చేసింది. విశాఖ రాజధానిగా పరిపాలన చేయాలని రుషికొండ పచ్చధనాన్ని తవ్వి నిర్మించుకున్న ఇంద్రభవనం కరెంట్ బిల్లులు ఇప్పుడు తారేత్తిస్తున్నాయి. సుమారు 500 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించుకున్న ఈ భవనానికి కరెంట్ బిల్లులు లక్షలాదిరూపాయలలో వచ్చిపడుతున్నాయి. రుషికొండపై ఇంద్రభవనం నిర్మాణం పట్ల తీవ్ర విమర్శలు ఎదుర్కోన్న జగన్‌కు ఈ కరెంట్ బిల్లులు మరింత గ్రాఫ్‌ను కిందకు తీసుకువెళ్లిందని చెప్పవచ్చు. ప్రజా ధనాన్ని ఇలా కూడా దుర్వినియోగం చేయవచ్చునని ప్రజలలో చర్చ జరుగుతుంది. ప్రజా శ్రేయస్సుకోసం వినియోగించాల్సిన ధనాన్ని స్వప్రయో జనల కోసం వినియోగించపట్ల తీవ్ర విమర్శలు మిగతా 2లో

# ఆ నీచుడిని వదిలేది లేదు

## -మైనర్ బాలిక హత్యా ఘటన దురదృష్టకరం -నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు



**అనకాపల్లి, జూలై 7, మేజర్‌న్యూస్:** జిల్లాలోని రాంబిల్లి మండలం కొప్పు గుండుపాలెం గ్రామంలో మైనర్ బాలికపై హత్యా ఉదంతం దురదృష్టకరమని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం ఆమె అనకాపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఎట్టిపరిస్థితుల్లో నిందితుడిని పట్టుకుంటామని అన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా పోలీసు బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తనను వేధిస్తున్నారని బాలిక పోలీసులకు ఫిర్యాదులు చేసినా వారు స్పందించలేదన్న విలేకరుల ప్రశ్నకు బదులిస్తూ ఈ కేసులో పోలీసులు నిర్లక్ష్యం ఉంటే, వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, తప్పు చేసిన వారికి కఠిన శిక్షలు ఉంటాయన్నారు. వైసీపీ హయాంలో బాహాటంగా మర్డర్ లు, మానభంగాలు, లైంగిక వేదింపులు జరిగాయని, పోలీసు దర్యాప్తులు ముందుకు సాగకుండా ఆ పార్టీ నేతలు వత్తిడి తీసుకువచ్చేవారని, ముద్దాయిలు పబ్లిక్ గా తిరిగేవారని అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో అటువంటి ఆటవిక చర్యలు సాగనీయమని అన్నారు. కొప్పు గుండుపాలెంలో మైనర్ బాలిక ఉదంతం మనసును కలిచివేసిందని అన్నారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడి, బాలిక కుటుంబానికి న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కేసులో పురోగతి పై ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీ తో మాట్లాడుతున్నామని చెప్పారు. చీరాల ఘటనలో కూడా నిందితుడిని 36 గంటల్లో పట్టుకున్నామని తెలిపారు. ప్రధానంగా గంజాయి మత్తులో యువకులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అందుకే గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని, పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ను ఇవ్వడం జరిగిందని హెూం మంత్రి అనిత వివరించారు.

# కూటమి ప్రభుత్వ చర్యలను ధైర్యంగా ఎదుర్కొందాం

## వైసీపీ కేడర్‌కు ఎంపీ సుబ్బారెడ్డి పిలుపు



**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ చర్యలకు భయపడాల్సిన పని లేదని రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఎండాడ లా కాలేజీ రోడ్లో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జడ్పీటీసీలు, ఎంపీపీ లతో ఎంపీ డాక్టర్ వైవీ సుబ్బారెడ్డి సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలపై ద్వేష పూరితంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వ చర్యలను ధైర్యంగా ఎదుర్కొని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని నాయకులకు ధైర్యం చెప్పారు. అలానే గత ఎన్నికలపై జడ్పీటీసీ, ఎంపీపీ ల నుండి వారి అభిప్రా యాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే మత్సలింగం, మాజీ మంత్రి గుడివాడ అ మర్నాథ్, డిప్యూటీ రీజియన్ కో ఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డెడ ప్రసాద్, జిల్లా పరిషత్ చైర్మన్ జల్లపలి సుభద్ర , ఎమ్మెల్సీ లు కుంభ రవిబాబు, వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు, కంబాల జోగులు, పెట్ల ఉమా శంకర్ గణేష్, అన్నం రెడ్డి అద్దీప్ రాజ్, చింతలపూడి వెంకటరామ య్య, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, సమన్వయ కర్తలు మీసాల భరత, అనురాధ, జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ గిరిబాబు, సత్యవతి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, జెడ్పీటీసీలు, ఎంపీపీ లు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి
## - జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ





**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కార్యాలయం లో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" జులై 8వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మరియు జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజనీరింగ్ మొదలగు విభాగాలకు సంబంధించిన సమస్యలను నగర ప్రజలు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరచుకోవచ్చునని నగర ప్రజలకు ఒక ప్రకటన ద్వారా వారు తెలిపారు.

# అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ విజయోత్సవ సభ



**కె. కోటపాడు, జూలై 7, మేజర్‌న్యూస్:** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ విజయోత్సవ ర్యాలీ ఆదివారం, కె కోటపాడు, లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కే ,కోటపాడు మండలంలోని చౌడువాడ నుంచి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిపి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించుకుంటూ కే, కోటపాడు శ్రీ రావులమ్మ తల్లి టెంపుల్ దగ్గర ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. ఎంపీగా గెలుపొందిన తర్వాత మొట్ట మొదటి సారిగా కే ,కోటపాడు ,వచ్చిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు, రొంగలి మహేష్ అధ్యక్షతనలో, జరిగిన ఈ సభలో ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ, మాడుగుల నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న అభిమానానికి ఎప్పటికీ రుణపడి ఉంటాను, అని, అన్నారు, అనకాపల్లి పార్లమెంట్లో మొదటగా మాడుగుల నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని ఇప్పటికే మాడుగుల వెనుకబడి ఉందన్నారు. అలాగే అనకాపల్లి జిల్లాలో సమస్యలు అన్నింటిని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. నేను కూడా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కుటుంబ సభ్యుల్లో ఒక్కడినని, ఎమ్మెల్యే చెప్పిన ప్రతి హామీని, నెరవేరుస్తానన్నారు. మండలంలో, భూమి సమకూర్చినట్లయితే, ఎస్ ,ఈ, జడ్ , గా ఏర్పడి ఇండస్ట్రీలు తీసుకొస్తానని అన్నారు. అలాగే మండలానికి 5000 మందికి ఉపాధి అవకాశాలు ధ్యేయంగా బాధ్యతలు తీసుకుంటానని చెప్పారు. అలాగే మాడుగులలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు, చేస్తానని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ఉద్యానవనం వీటన్నింటిపై ఎన్నికలు లో ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నిర్వహిస్తానని ఈ సందర్భంగా చెప్పారు. ఎన్నికల్లో తనపై దౌర్జన్యంగా ప్రవర్తించిన వారికి తప్పకుండా సమాధానం ఇచ్చే తీరుతానని సీఎం రమేష్ అన్నారు. అనంతరం, ఎమ్మెల్యే ,బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ, ఎంపీ రమేష్ మిగతా 2లో

# బ్రాహ్మణ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేద్దాం

## బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో ప్రముఖుల పిలుపు



**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** సమాజంలో బ్రాహ్మణుల మనుగడకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని వివిధ వర్గాలకు చెందిన బ్రాహ్మణ ప్రముఖులు పిలుపునిచ్చారు. వైజాగ్ బ్రాహ్మిన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యవం లో ఆదివారం విశాఖపట్నం లో జరిగిన ఆత్మీయ కలయికలో ఉన్నత హెూదాల్లో ఉన్న బ్రాహ్మణ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేక అతిధిగా పాల్గొన్న యువ రాజకీయ వేత్త ద్రోణంరాజు శ్రీవాత్సవ్ మాట్లాడుతూ సమాజం లోని అందరూ బాగుండాలి అని కోరుకునే వారిలో మొట్టమొదట వారు బ్రాహ్మణులేనన్నారు. అలాంటి బ్రాహ్మణులూ నేడు దుర్భర స్థితి లో ఉన్నారని, వారి లో మనో ధైర్యం నింపవలసిన భాద్యత అందరిపై ఉందన్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా, వ్యాపార రంగాల్లో బ్రాహ్మణుల ఎదుగుదలకు అవరోధం కల్గించే శక్తులు ఎన్నో ఉన్నాయని, వాటిని సమర్ధవంతంగా మిగతా 2లో

## కన్నుల పండువగా

# జగన్నాథుని రథయాత్ర

## రథాన్ని ప్రారంభించిన ప్రముఖులు



**అనకాపల్లి, జూలై 7, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం అగ్రిమర్రి చెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి రథయాత్ర మహెూత్సవ భాగంగా శనివారం రాత్రి ఆలయ మంటపములో ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ పరివేక్షణలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల్ స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఆదివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి సుభద్రా బలభద్ర జగన్నాథ్ స్వామివారిని రథంపై అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ దంపతులు, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, దాడి రత్నాకర్ ను ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రలు ప్రారంభించారు. డీఎస్పీ అప్పలనాయుడు, పట్టణ సీఐ శంకర్రావు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ రథయాత్ర గవరపాలెం ఆలయ వద్ద నుండి బయలుదేరి పట్టణ పురవీధుల గుండా పయనించి గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్రజమ్మ హాలు వద్దకు చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మిగతా 2లో

# ప్రథమ చికిత్స పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన



రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డా.వై. శివనాగేంద్రరెడ్డి

2లో

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

## -ప్రాధాన్యత అంశాల పరంగా దృష్టి సారిస్తా -మన్యం జిల్లా నూతన కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్



**పార్వతీపురం, జూలై 7, మేజర్‌న్యూస్:** మన్యం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. పురోహితుల మంత్రోచ్చారణతో ఆశీర్వచనాలు తీసుకొని మన్యం మిగతా 2లో

# 'జీవీఎంసీ'ని ఎలా నెట్టుకొద్దాం!

## -కమిషనరూ ఖాతరు చేయడం లేదు -స్టాండిరగ్ కమిటీ సమావేశాలేవీ? -సుబ్బారెడ్డి వద్ద వాపోయిన కార్పొరేటర్లు



**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** వైసీపీ కార్పొరేటర్లు అంతర్మథనంలో పడ్డారు. భవిష్యత్తు ఏమైపోతుందోననే బెంగతో ఉన్నారు. ఇటీవలి ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోవడంతో తమ పరిస్థితి ఏమైపోతుందనే ఆందోళనలో ఉన్నారు. ఆదివారం ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి జరిపిన సమీక్షలో కార్పొరేటర్లు, కో%-%ఆప్షన్ సభ్యులంతా ఇదే విషయమై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏపీలో ఎలాగూ ఓడిపోయాం. కనీసం జీవీఎంసీలోన్కెనా పాగా వేద్దామన్న ఆలోచనను పంచుకున్నారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కార్పొరేటర్లతో వైవీ వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విశాఖ తూర్పు, గాజువాక నియోజకవర్గాల నుంచి నేతలు పెద్దగా హాజరు కాలేదు. ముఖ్య నేతలూ దుమ్మా కొట్టారు.

### కమిషనర్ పట్టించుకోవడం లేదు

జీవీఎంసీలో 57మంది కార్పొరేటర్లున్నా ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇప్పుడేం చేయాలో పాలుపోని స్థితిలో వైసీపీ ఉంది. ఎన్నికల నేపథ్యంలో గడువు ముగిసిపోయినా కౌన్సిల్ నిర్వహించలేదు. ఎజెండా సిద్ధం చేయాలని, స్టాండిరగ్ కమిటీ మిగతా 2లో

# ప్రథమ చికిత్స పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన

**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** మానవులకు అత్యవసర సమయాల్లో తక్షణమే అందించాల్సిన ప్రథమ చికిత్స పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డా.వై.శివనాగేంద్రరెడ్డి శిక్షకులకు పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ ప్రొఫెషనల్ ప్రథమ చికిత్సపై శిక్షణ కార్యక్రమం ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి చైర్మన్ హాజరై మాట్లాడుతూ ప్రథమ చికిత్స చేసే వారికి ఉండవలసిన లక్షణాలు, మానవ శరీరంలో ముఖ్య అవయవాలు, ప్రథమ చికిత్స సూత్రం డిఆర్ ఏబీసీ వివరణ, సీపీఆర్ ప్రక్రియ, నీటిలో మునిగిన వారికి ప్రథమ చికిత్స, గుండెపోటు,వడదెబ్బ, మధుమేహం, జ్వరం, కలరా, డయేరియా, మూర్ఛ, విష ప్రయోగం, గాయాలు కట్లు కట్టుట, రక్త స్రావం, పొలబారటం, కాలిన గాయాలు, కరెంట్ షాక్ కొట్టినపుడు, కుక్క,కోతి వంటి జంతువుల కాట్లు, పాము, తేలు కాటు సమయంలో విషం విరుగుట కోసం అందించాల్సిన తక్షణ ప్రథమ చికిత్స, అధిక,అల్ప రక్తపోటు మొదలగు సమస్యలకు ప్రథమ చికిత్స, ప్రమాద సమయంలో క్షతగాత్రులను తరలించే పద్ధతి, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రథమ చికిత్సా పద్ధతులను కళ్ళకు కట్టినట్లు చూపించి వివరించడం జరిగిందని పేర్కొన్నారు.జిల్లా నలుమూలల నుంచి 30 మంది ప్రథమ చికిత్స శిక్షణలో పాల్గొన్నారని, ప్రతీ ఒక్కరూ ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు.ఈ సందర్భంగా శిక్షకులు మహ్మద్ రహ్మతుల్లాను ఆయన అభినందించారు.

అనంతరం శిక్షణలో ఉత్తీర్ణులైన వారికి చైర్మన్ ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి పి.రవికుమార్, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్నాథుని రథయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

8 రోజులు బ్యాంకర్లు, వైద్యులు, హెచ్‌పిసిఎల్, నాల్కో రైల్వేస్, నేవల్ డాక్ యార్డ్ వంటి వివిధ గ్రూపులు సమాజ్ అధ్యక్షుడితో సహా ఇతరులలో ఆదాయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ కమీషనర్ రాజీవ్ కుమార్ సింగ్ , వాల్తేరు డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్, అదనపు డీఆర్ఎం మనోజ్ కుమార్ సాహూ ఇతర భక్తులతో కలిసి రథాన్ని సామాన్య భక్తులతో కలసి లాగారు. పంజాబీ కమ్యూనిటీకి చెందిన మార్వాడీ యౌవ మంచ్ మరియు గురుద్వారా సద్ సంగత్ సభ్యులు మార్గమధ్యంలో భక్తులకు తాగునీరు అందించారు. సమాజ్ ప్రధాన కార్యదర్శి బిమల్ కుమార్, సమాజ్ ప్రెసిడెంట్ జె కె నాయక్ నేతృత్వంలోని వాలంటీర్ల అవిశ్రాంత కృషి వేడుకను ఘనంగా విజయవంతం చేశారు.

**నేత్రపర్వంగా శ్రీ జగన్నాథుని రథోత్సవం.**

నగరంలోని టౌన్ కొత్త రోడ్లోని శ్రీ జగన్నాథ స్వామి వారి తొలి రథయాత్ర నేత్రపర్వంగా జరిగింది. సుభద్ర శాంతి కల్యాణం అనంతరం ఆదివారం ఉదయం శ్రీ జగన్నాథ స్వామివారిని ఆలయం నుండి మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయం బయట ఉన్న రథంపై వేంచేయించారు. ఆ తర్వాత రథం పై ఉన్న శ్రీ జగన్నాథస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించాక భక్తులకు దర్శనం కల్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ జగన్నాథ స్వామి వారి దర్శించుకున్నారు.రథయాత్రను ప్రారంభించేందుకు ఆదివారం మధ్యాహ్నం దేవస్థానం వద్దకు విచ్చేసిన విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య అర్చకులు,వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆయన రథంపై వేంచేసియున్న స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు,విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సీతంరాజు సుధాకర్ కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.రథంపై వేంచేసియున్న శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేదమంత్రాలు,మంగళ వాయిద్యాల మధ్య ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ లు రథం వద్ద కొబ్బరికాయలు కొట్టి రథంకు కట్టిన తాడును ముందుకు లాగి రథయాత్రను ప్రారంభించారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య రథం మెయిన్ రోడ్డు గుండా చౌల్ట్రీ వద్దకు చేరుకుంది. ఈ రథాన్ని శ్రీ ఎంబర్మన్నార్ స్వామి దేవాలయం, శ్రీకోదండరామస్వామి ఆలయాల్లో వేంచేసియున్న శ్రీ జగన్నాథుని రథాలు అనుసరించాయి.ఈ రథయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దీంతో మెయిన్ రోడ్డులో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.శ్రీహరి భక్త సేవా సంఘంతో పాటు ఇతర సంస్థలు ఈ రథయాత్రలో పాల్గొని హరినామ సంకీర్తనలు ఆలపించాయి. పెద్ద ఎత్తున సాంస్కృతి కార్యక్రమాలు జరిగాయి.ఈ వేడుకల్లో దేవస్థానం ఫెస్టివల్ ఆఫీసర్ మరియు దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష,ఆలయ ఎగ్జిక్యూట్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డి,ఎంబర్ మన్నార్ స్వామి ఆలయ ఈఓ నీలిమ, కరకచెట్టు పోలమాంబ ఆలయ ఈఓ కె.గాయత్రి,కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు ఉరుకూటి నారాయణరావు, సింహాచలం దేవస్థానం మాజీ ధర్మకర్త గంట్ల శ్రీనుబాబు, ఆలయ అర్చకులు పి. జగన్నాథాచార్యులు, పి. రంగనాథాచార్యులు, సురేష్ వివిధ దేవస్థానాల సిబ్బంది,తెలుగుదేశం మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ ఇంద్ర భవనానికి కరెంట్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

వెల్లువెత్తున్నాయి. పర్యటకశాఖ అధ్వర్యంలో నిర్మించిన ఈ ఇంద్రభవనం ఇప్పుడు ఈ శాఖ ఆర్థిక భారంగా మారింది.

**-15 రోజులలో బిల్లులలు చెల్లించాలి**

రుషికొండపై మాజీ ముఖ్యమంత్రి జగన్ నిర్మించిన ఇంద్రభవనానికి రానున్న 15 రోజులలో సుమారుగా రూ.60 లక్షల రూపాయల బిల్లులు చెల్లించాలని ఎసిఈపిడిసిఎల్ శాఖ డిమాండ్ నోటీసులు జారీ చేసింది. రెండు హెచ్.డి. కనెక్షన్‌లకు సంబంధించి ఈ నోటీసులు జారీ చేసింది. ఒక కనెక్షన్‌కు ప్రతి నెల రూ.80 వేల రూపాయలు, మరో కనెక్షన్‌కు నెలకు రూ.7 లక్షలు రూపాయలు చెల్లించాలి. ఈ భవనానికి ప్రతి రోజు 2000 యూనిట్‌లు ఖర్చుఅవుతుందని నోటీసులలో పేర్కొంది. గత ఏడాది నవంబర్ నుంచి ఈ ఏడాది జూన్ వరకు ఈ బిల్లు చెల్లించాలని నోటీసులో పేర్కొంది.

**-ఇంద్ర భవనం కోసమే హెచ్.డి. కనెక్షన్‌లు**

మాజీ ముఖ్యమంత్రి జగన్ విశాఖ రాజధానిగా పరిపాలన చేయాలని పర్యటశాఖకు చెందిన రుషికొండ పాత భవనాలతో పాటు మరికొంత స్థలాన్ని తీసుకొని ఇంద్రభవన నిర్మాణాన్ని చేపట్టారు. సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ఈ భవనం నిర్మాణం చేసారు. ముఖ్యమంత్రి హొదాలో తన కుటుంబం, అధికారులతో కలిసి పరిపాలన చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సుమారు 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఈ నిర్మాణం పూర్తి చేశారు. లండన్ ఫ్యాలెస్‌లుగా నిర్మించిన ఈ ఇంద్రభవనంకు అందుకు తగ్గట్టు హెచ్.డి. కనెక్షన్‌లును తీసుకున్నారు. హెచ్.డి. కనెక్షన్‌లకు యూనిట్ ధర చాల ఎక్కువగా ఉంటుంది. భవనాన్ని ప్రారంభించకపోయిన కరెంట్ బిల్లులు అధిక స్థాయిలో రావడం ప్రజలలో అనేక అనుమానాలకు తావిస్తుంది. భవనం ప్రారంభించకపోయిన అప్పుడు అధికారంలో ఉన్న మంత్రులు, శాసనసభ్యులు ఈ భవనాన్ని వినియోగించారన్న ప్రజలలో చర్చ నడుస్తోంది.

**ప్రతి రోజు విద్యుత్ ధీపాలు వెలుగుతాయంటా**

జగన్ ముచ్చటపడి నిర్మించుకున్న రుషికొండ ఇంద్రభవనాన్ని అప్పటి పర్యటకశాఖ మంత్రి రోజ లాంచన ప్రాయంగా ప్రారంభించారు. అయితే ప్రారంభించక ముందునుంటే ఈ భవనం లో విద్యుత్ కాంతులతో ప్రతిరోజు కళకళలాడేదట. మంత్రి హొదాలో రోజ ప్రారంభించిన తర్వాత ఇక ఈ భవనం రాత్రి పగలు విద్యుత్ దీపాల వెలిగించడమే పనంటా. దీంతో ప్రతిరోజు ఈ భవనాలకు అయ్యే విద్యుత్ ఖర్చు రెండు వేల యూనిట్‌లు నమోదు అయ్యిందట. ప్రసుతం గత ఏడాది నవంబరు నుంచి ఈ ఏడాది జూలై నాటికి కరెంట్ బిల్లు 60 లక్షల రూపాయలు వచ్చిందటా. ఈ మొత్తం బిల్లు 15 రోజులలోగా చెల్లించాలని ఎసిఈపిడిసిఎల్ డిమాండ్ చేస్తుంది.

**లబోధిబో మంటున్న పర్యటక శాఖ**

గత వైసిపి ప్రభుత్వం అధినేత జగన్ ను ముచ్చట పర్చేందుకు పర్యటకశాఖాధికారులు ఊవ్విళ్లురారు. రుషికొండపై ఇంద్రభవనం నిర్మాణానికి ఎటువంటి నో చేప్ప కుండనే అనుమతులు ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం యొక్క అరాచకాలను ఎండకడుతున్న తెలుగుదేశం, జన సేన పార్టీలు ఇప్పుడు అధికారంలో ఉన్నాయి. పర్యటక శాఖ చేసిన తప్పులను ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఎక్కడ ప్రశ్నిస్తుందని తెగ భయపడుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఈ రూ.60లక్షల రూపాయల కరెంట్ బిల్లులు ఎలా చెల్లించాలి.

ప్రస్తుత ప్రభుత్వానికి ఏమి సమాధానం చెప్పాలన్న మీమాంశలో పర్యటకశాఖ అధికారులు పడిపోయారు. ఇప్పటికే ఈ విషయం సోషల్ మీడియా ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారితో పాటు ఇతరులకు తెలిసిపోయింది. దీంతో పర్యటకశాఖతో పాటు వైసిపి నేతలు కూడా ముక్కున వేలువేసుకుంటున్నా రు. అయితే ఈ బిల్లులపై కూటిమి ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకుంటుందో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

# బ్రాహ్మణ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయి కార్యాచరణకు శ్రీకారం చుట్టాలన్నారు. ప్రముఖ న్యాయవాది, కె.వి నరసింహ మూర్తి మాట్లాడుతూ బ్రాహ్మణుల సమస్యలు తెలియచేసుకునేందుకు , వివిధ సంఘాల సమావేశాలు నిర్వహించేందుకు తగిన ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ భవన్ కు కొంత స్థలాన్ని కేటాయించిందని, దానికి కంచె కూడా వేశామన్నారు. అయితే ప్రభుత్వ విభాగం చేసిన తప్పిదం వల్ల ఆ స్థలం సందిగ్ధం లో ఉందన్నారు. బ్రాహ్మణ సంఘాల పేరిట ఇవ్వవలసిన ఆ స్థలాన్ని బ్రాహ్మణ కార్పొరేషన్ – దేవాదాయ శాఖా సంయుక్త పేరిట ఇవ్వడం తో దానికి క్లియరెన్స్ లో జాప్యం జరిగిందన్నారు. అయితే త్వరలోనే తాత్కాలికంగా బ్రాహ్మణ ప్రతినిధుల సమన్వయము కోసం ఒక కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏపీ బ్రాహ్మణ ఐక్య వేదిక కన్వీనర్ శాయిరామ్ సివిఎస్ (డి ఎన్ ఎస్) మాట్లాడుతూ సమాజంలోని అన్ని శాఖలు, ప్రొఫెషనల్ ప్రతినిధులతో సమన్వయము చేస్తూ కార్యాచరణ నిర్వహిస్తున్నామన్నారు. త్వరలోనే బ్రాహ్మణ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి, తద్వారా బ్రాహ్మణ ప్రతినిధులు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపే విధంగా అందరితోనూ సమన్వయము చేస్తున్నామన్నారు. సమాజానికి బ్రాహ్మణ సామాజిక వర్గం చేస్తున్న సేవ, కార్యక్రమాలను ప్రజలందరికి తెలిసే విధంగా మీడియా ప్రసార మాధ్యమాల ప్రతినిధులనూ కూడా భాగస్వాముల్ని చేస్తున్నామన్నారు. ప్రముఖ వైద్యులు, రంగరాయ మెడికల్ కళాశాల విభాగాధిపతి డా. విజయ్ శేఖర్ మాట్లాడుతూ రిజర్వేషన్ లు ఉన్నప్పడికి నేటి తరం యువత ఎంబిబిఎస్ లో సీట్లు పొందగలుగుతున్నారు, అయితే పిజి స్పెషలైజేషన్ లో మాత్రం సీట్లు రావడం లేదన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ప్రత్యేక పేయింగ్ గెస్ట్ లేక హాస్టల్ వసతి ఏర్పాటు చేసుకోవడం ఎంతో అవసరం అన్నారు. వైద్య పరమైన సలహాలు, సేవలు అందించేందుకు వైద్య గాయత్రీ పేరిట ఒక టీమ్ కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. బ్రాహ్మణ సమాజం కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు వైజాగ్ బ్రాహ్మిన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కావూరి చరణ్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా తమ సంస్థ తరపున బ్రాహ్మణ సమాజానికి చేయూత అందిస్తున్నామన్నారు. తమ సంస్థ లో ఎటువంటి సభ్యత్వ రుసుము లేదని, నిరంతరం సమాజానికి సేవ చేసేందుకు తమ బృందం సిద్ధంగా ఉందన్నారు. తమ సంస్థ గౌరవ అధ్యక్షులు టిఎస్సార్ ప్రసాద్ సూచనల మేరకు నేటి వరకూ వందలాది మంది విద్యార్థులకు మెరిట్ పురస్కారాలు, నోట్ పుస్తకాల పంపిణీ, వైద్య సదుపాయం, ప్రముఖులకు సముచిత సత్కారాలు, నిర్వహించామన్నారు. వికెబి ఏపీ ఎస్ ఎస్ ఎస్ అధ్యక్షులు నెమ్మలూరి శివగణేష్ మాట్లాడుతూ అర్చక పురోహిత సంఘం నుంచి బ్రాహ్మణ సమాజానికి సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గత కొంత కాలంగా బ్రాహ్మణుల్లో చిరు వ్యాపారులకు ప్రోత్సాహకంగా బ్రాహ్మణ బజార్, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమం లో సంస్థ సభ్యులు దివాకర్, హనుమంతరావు, మహంతి, కెజిహెచ్ డెప్యూటీ సూపరెంటెం డెంట్ డా. వాణి, ఎయు విశ్రాంత అధ్యాపకులు డా. రవి, న్యాయవాదులు శ్రీ చరణ్, సుబ్రహ్మణ్యం, శంకర్ నీలు, రామభద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

# 24న వరంగల్‌లో భారత నాస్తిక సమాజం తెలంగాణ రాష్ట్ర మహాసభ

## విశాఖలో పోస్టర్ ఆవిష్కరించిన డాక్టర్ జయగోపాల్



**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** మూఢ నమ్మకాలను పారద్రోలేందుకు భారత నాస్తిక సమాజం కృషి చేస్తోంది. 1972లో డాక్టర్ జయగోపాల్ గారి ఆధ్వర్యంలో ప్రజల్లో, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని కల్పించాలని, కుల మత మూఢ విశ్వాసాల నిర్మూలనకై ఏర్పడ్డ సంస్థ భారత నాస్తిక సమాజం. రాజకీయాలకు అతీతంగా గడిచిన 52 సంవత్సరాలుగా ఆ సంస్థ అనేక ఉద్యమాలు చేపట్టింది. అనేక చైతన్య కార్యక్రమాలను చేపట్టింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పెరియార్ ఈవి రామసామి, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే వంటి మహానుభావుల ఆశయాలకు కొనసాగింపుగా ఈ సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాలలో విరివిగా కార్యక్రమాలను చేపడుతున్నది. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభను ఈనెల 24వ తేదీన వరంగల్ లో ఏర్పాటు చేస్తున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన ద్రవిడ కజగం నేత అంబు రాజుగారు విచ్చేస్తున్నారు. వారితో పాటు వక్తలుగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, తెలంగాణ ప్రజా కళాకారుడు సుక్క రాంనర్సయ్య, తెలంగాణ హేతువాద సంఘం నాయకురాలు రమాదేవి, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్, విప్లవ రచయితల సంఘం నాయకులు ఎండి బాసిత్, జీలకర్ర శ్రీనివాస్, జాతీయ బీసీ సంఘం నాయకులు సాయిని నరేందర్, భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యులు ఆర్ఎస్ మురళి, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు వేదాంత మౌర్య, ఉప్పులేటి నరేష్, గుమ్మడి రాజుల సాంబన్న, చార్వాక తదితరులు పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ రావలసిందిగా భారత నాస్తిక సమాజం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మహాసభ కార్యక్రమ వివరాలను తెలియజేస్తూ భారత నాస్తిక సమాజం ఈరోజు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మహాసభ పోస్టర్ను విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ నాయకులు టి శ్రీరామమూర్తి, వై నూకరాజు, జె రవి, ఆర్ ఎస్ వి మురళి, జె సునీత, రమణి, రాం ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ విజయోత్సవ సభ

(మొదటి పేజీ తరువాయి)

కృషితో మాడుగుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు , మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పీ వీ జీ కుమార్, ముర్రు, ముత్యాల నాయుడు మాట్లాడారు. దీనికి ముందు నాయకులు కార్యకర్తలు సీఎం రమేష్ ను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బండారు అప్పలనాయుడు , గవిరెడ్డి రామానాయుడు లెక్కల మల్లేశ్వరరావు, లెక్కల అవతార మూర్తి, కన్నూరు సూర్యనారాయణ, కోటాన ఈశ్వరరావు. బాలి బోయిన సంతోష్ ,చల్లా సత్యనారాయణమూర్తి , బోజంకి సూర్యనారాయణ, దాడి ఎరుకు నాయుడు, జూ రెడ్డి రాము , ఎడ్ల రమేష్, పూడి శ్రీను ,పూడి నారాయణమూర్తి ,వెలగల పైడం నాయుడు, వెలగల జగదీష్, దోకల నరసింహమూర్తి, కన్నూరు నాగభూషణం, కొట్యాడ నారాయణమూర్తి, వి ఎస్ నాయుడు, ఇంజరపు బ్రహ్మాజీ ,అనిమిరెడ్డి వెంకటలక్ష్మి , భూపతి అప్పలరాజు, బొడ్డు అక్కు నాయుడు, కుబిరెడ్డి సంతోషి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

నూతన జిల్లా కలెక్టర్ గా ఆదివారం ఉదయం భాధ్యతలను స్వీకరించారు. ముందుగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక నూతన కలెక్టర్ కు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మన్యం జిల్లాకు రెండో కలెక్టర్ గా భాధ్యతలు స్వీకరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉత్తరాంధ్రలో మన్యం జిల్లా బాగా వెనుకబడిన ప్రాంతమన్నారు. జిల్లా పరిధిలో రెండు ఐ టి డి ఎ ప్రాజెక్ట్ లు ఉన్నాయని గతంలో శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో పనిచేసినందున పూర్తి అవగాహణ ఉందని తెలిపారు. జిల్లాలో గిరిజన సంక్షేమాభివృద్ధికి, విద్యా, వైద్య రంగాల బలోపేతం, మాలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి పాలనపై త్వరగా పట్టుసాధిస్తానని స్పష్టం చేశారు. మన్యం జిల్లాలో అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా సత్వరం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. జిల్లాను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పథంలో నడిపిస్తానన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత చేరువగా ఉండి సేవలు అందించాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తామని వెల్లడించారు.అలాగే జిల్లా అభివృద్ధిలో అధికారులు, స్వచ్ఛంద సంస్థలు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలుసుకొని దుస్సాలువతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఎస్. శోభిక, ఐటిడిఎ పథక సంచాలకులు సి. విష్ణు చరణ్, పార్వతీపురం ఆర్డీఓ కె.హేమ లత,జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవ నాయుడు. కలెక్టరేట్ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా
# జగన్నాథుని రథయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవ్ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి, ఆలయం ఈవో రాజా సులోచన, డైరెక్టర్లు రమేష్, అనకాపల్లి మోహన్ రావు, బొడ్డేడ వెంకట చలపతిరావు, కాంద్రేగుల వెంకట వీర అప్పారావు, బుగత కోటేశ్వరరావు, యల్లమల్లి ధనలక్ష్మి, బుద్ధ లక్ష్మీ అప్పారావు, శరగడం కృష్ణ టిడిపి జనసేన బిజెపి పార్టీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోలమాంబ అమ్మవారిని
# దర్శించిన హెూమంత్రి అనిత



**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** పెద వాల్తేరులోని శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారిని హెూం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చక సిబ్బంది పూర్ణ కుంభముతో హెూమంత్రి అనితకు స్వాగతం పలికారు. హెూమంత్రి అనిత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం తీసుకున్నారు. జిల్లా దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారిని శిరీష, ఆలయ కార్య నిర్వాహణాధికారిణి కే గాయత్రి అమ్మవారి చిత్రం ఫోటో, ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి చల్లని ఆశీస్సుల కోసం ఈ అలయానికి వచ్చానని హెూమంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

# రోటరీ క్లబ్ అఫ్ గ్రేటర్ విశాఖ నూతన కార్యవర్గం

## అధ్యక్ష, కార్యదర్శులుగా మహ్మద్ యాసీన్, చింతా నేతాజీ

**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ విశాఖ నూతన కార్యవర్గం కొలువుదీరింది. ఆదివారం ఓ హెూటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా మహ్మద్ యాసీన్, చింతా నేతాజీలు ఎంపికయ్యారు. వేడుకల్లో భాగంగా స్థాపన అధికారిగా గత డిస్ట్రిక్ట్ గవర్నర్ సీహెచ్ కిషోర్ కుమార్ వ్యవహరించారు. విశాఖ ఎంపీ ఎం శ్రీభరత్ ముఖ్య అతిథిగా, జాన్సన్ కంట్రోల్స్ హిటాచీ ఎయిర్ కండిషనింగ్ సొల్యూషన్స్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.వాసుదేవన్ గౌరవ అతిథిగా హాజరై మాట్లాడారు. పలువురు రోటేరియన్లు సందడి చేశారు. శ్రీభరత్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రోటరీ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరపురానివని కొనియాడారు. విశాఖలోనూ రోటరీ క్లబ్ నిస్వార్థంగా చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. నూతనంగా భాధ్యతలు చేపట్టిన అధ్యక్ష, కార్యదర్శులు మమ్మద్ యాసీన్, చింతా నేతాజీ మాట్లాడుతూ ఇంత వరకు విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహించిన పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు పి.నాగరాజు, బి. శంకర రావు, ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సారథ్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణ, నిరుపేద చిన్నారుల చదువుకు ఆర్థిక సాయం, ఉచిత ఆరోగ్య శిబిరాలు తదితర కార్యక్రమాల్ని విస్తృతం చేస్తామన్నారు.

# 'జీవీఎంసీ'ని ఎలా నెట్టుకొద్దాం!

సమావేశాలు సజావుగా నిర్వహించాలని, స్థాయి సంఘం ఎన్నికలు కూడా నిర్వహించాలని వైసీపీ తరఫున నేతలు జీవీఎంసీ కమిషనర్‌కు లేఖ రాసినా అటునుంచి స్పందన లేదు. కూటమి నేతల వైపే కమిషనర్ మొగ్గు చూపిస్తున్నారన్న ఆరోపణలకు ఎవరూ స్పందించడం లేదు. దీంతో త్వరలోనే కార్యాచరణ సిద్ధం చేయాలని వైవీకి నేతలంతా తెలిపారు. ఇదిలా ఉంటే విశాఖ తూర్పు బాధ్యతల్ని ఇతరులకు అప్పగించాలనే విషయంపైనా వైవీ సమీక్షలో చర్చ నడిరచింది. మేయర్‌కు పగ్గాలప్పజెప్పేందుకు ఆలోచించాలని ఒకరిద్దరు నేతలు బాహాటంగానే వైవీ దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే ఆచితూచి అడుగేద్దామన్న ధోరణిలో వైవీ ఉన్నట్టు తెలిసింది. ఇదిలా ఉంటే ఎమ్మెల్సీ పదవికి వైసీపీ తరఫున వంశీకృష్ణ రాజీనామా చేసేయడంతో త్వరలో రానున్న ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకుని ఏ విధంగా వ్యవహరిద్దామనే అంశంపై వైవీ చర్చించారు. వైసీపీ తరఫున గాజువాక మాజీ ఎమ్మెల్యేకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించేందుకు ఇది వరకే వైసీపీ అధినేత జగన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉంటే మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కూడా తనకు ఎమ్మెల్సి ఇప్పించాలని పట్టుబడుతున్నారు. కానీ అమర్ వైపు పార్టీ నేతలెవరూ మొగ్గు చూపించడం లేదు. దీంతో రూరల్ నుంచి ఎవరికైనా ప్రాముఖ్యతనిస్తే బావుంటుందని అధికశాతం నేతలు అభిప్రాయపడ్డారు. ఇప్పటికే సిటీ తరఫున వరుదు కల్యాణి వ్యవహరిస్తుండడం రూరల్ నేతలకు ఈసారి అవకాశమిద్దామని అధికశాతం భావిస్తున్నారు. టీడీపీ నుంచి గండి బాబ్జీ ఎమ్మెల్సీ పదవి ఆశిస్తుండడంతో అందుకు తగ్గ నేత కోసం వైసీపీ యోచిస్తోంది.

**స్టాండిరగ్ పరిస్థితేంటి?**

స్టాండిరగ్ కమిటీ పదవీకాలం ముగుస్తోంది. ఏడాదికోమారు కమిటీని మార్చే విషయంలో ఇప్పుడు వైసీపీ ఆందోళనలో ఉంది. ఈసారి ఎవరైనా కార్పొరేటర్లు కూటమి పార్టీలోకి జంప్ చేస్తే పరిస్థితులు మారిపోవచ్చు. అందుకోసం ఎవర్నీ వదులు కోకుండా వైవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అందర్నీ కాపాడుకునేయత్నంలో ఉన్నారు. ఈసారి కూడా కచ్చితంగా స్టాండిరగ్ కమిటీ వైసీపీదే కావాలని అంతా తహతహలాడుతున్నారు. వారం వారం జరగాల్సిన స్థాయి సంఘం సమావేశాలు కూడా కొన్నాళ్లగా ఆగిపోయాయి. కౌన్సిల్ కూడా పెట్టలేదు. దీంతో నగరాభివృద్ధి పడకేసింది. దీంతో ఇప్పుడు విశాఖలోని వైసీపీ చూపంతా జీవీఎంసీ వైపే చూస్తోంది.

**సుబ్బారెడ్డికి చుక్కెదురు**

ఆదివారం నాటి సమావేశాల్లో ఆద్యంతం వైవీ సుబ్బారెడ్డికి చుక్కెదురే అయింది. నేతలు తమను కనీసం పట్టించుకోలేదని, వలంటీర్లకు ఇచ్చిన ప్రాధాన్యత కూడా తమకివ్వలేదని ఎంపీపీలు, కార్పొరేటర్లు వైవీ ఎదుటే చెప్పుకొచ్చారు. పదవుల విషయంలోనూ తమకు అన్యాయం జరిగిందని కార్పొరేటర్లు నెత్తీనోరు కొట్టుకున్నారు. పార్టీ ఓడిపోవడంతోనే తమకు ప్రాధాన్యతనిచ్చారని, పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్య నేతలు కనీసం తమ ఫోన్లు కూడా ఎత్తలేదని కొంతమంది ఆవేదన వ్యక్తం చేయడంతో సుబ్బారెడ్డి వారందర్నీ సముదాయించేసరికే సమయం సరిపోయింది. పార్టీ ఘోరంగా ఓడిపోవడానికి కారణాలెతక్కుండా కొంతమంది ఇంకా పదవుల కోసం ప్రాకులాడుతున్నారని ఒకరిద్దరు మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌నుద్దేశించి చెప్పడంతో అక్కడున్న వారంతా అదే పనిగా చూశారు. జీవీఎంసీలోనూ 'ఆ నలుగురే' చక్రం తిప్పుతున్నారని, తమకు అధికారమివ్వకపోవడంతో జనం తమ దరికి చేర్చుకోలేకపోయారని కొంతమంది కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారని తెలిసింది.

# మానవత్వం చాటిన విశాఖ సీపీ

## క్షతగాత్రుల్ని సొంత వాహనంలో ఆస్పత్రికి తరలింపు

**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** విశాఖ సీపీ డాక్టర్ శంకబ్రత బగ్చీ మరోసారి మానవత్వం చాటుకున్నారు. సంపత్ వినాయక ఆలయం సమీపంలో ఆదివారం కారు, బైక్ ఢీకొనడంతో స్వల్ప రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న తండ్రీకుమార్తెకు గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వస్తున్న సీపీ శంఖబ్రత బగ్చీ ప్రమాద ఘటన చూసి ఆగారు. క్షతగాత్రుల్ని ఓదార్చారు.

ప్రమాద ఘటనపై ఆరా తీశారు. క్షతగాత్రుల్ని స్వయంగా తన కారులోనే ఆస్పత్రికి తరలించారు. సీపీ చర్యల్ని స్థానికులు కొనియాడారు.

# పేదల పక్షపాతి వైయస్సార్

## చోడవరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ జగతా శ్రీనివాస్



**చోడవరం, జూలై 7, మేజర్‌న్యూస్:** పేద ప్రజల ఆశాజ్యోతి, పేదల పక్షపాతి స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చోడవరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జగతా శ్రీనివాస్ అన్నారు. జూలై 8 సోమవారం( నేడు) వైయస్సార్ జయంతి సందర్భంగా చోడవరంలో వైయస్సార్ పోస్టర్ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగత శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ 75 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించ నున్నారన్నారు. రాజశేఖర్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డాది టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, పులగం రమణాజీ ,మధు, మణికంత, పల్లా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వేంపాడు పిల్లలకు కేన్సర్ టీకా

## -మానవత్వం ప్రదర్శించిన 'మానవసేవ' -160మంది విద్యార్థులకు దిగుమర్తి ఫౌండేషన్ ద్వారా ఉచిత వ్యాక్సిన్



**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** భవిష్యత్తులో కేన్సర్ మహమ్మారి దరి చేరకుండా బాలికలకు ఉచితంగా టీకాలు వేయిస్తూ బోస్టన్‌కు చెందిన 'మానవసేవ' సంస్థ, విశాఖకు చెందిన 'దిగుమర్తి ఫౌండేషన్' మన్ననలు పొందుతున్నాయి. అనకాపల్లి జిల్లాలోని వేంపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు హ్యూమన్ పాపిలోమ వైరస్ నియంత్రణకు గతంలో ఇక్కడ ఈ రెండు సంస్థ డ్రైవ్ చేపట్టి పిల్లలకు టీకాలు వేశారు. అయితే రెండో డోసు సమయం సమీపించడంతో శనివారం మరోమారు వైద్యులొచ్చేసరికి గ్రామస్తుల్లో ఆనందం తొణికిసలాడిరది. 9ఏళ్లు పైబడిన మొత్తం 160మంది విద్యార్థులకు (ఐదో తరగతి నుంచి పదో తరగతిలోపున్న పిల్లలు) వ్యాక్సిన్ వేశారు. టీకా వేసిన వారిలో మానవతా మూర్తులు డాక్టర్ డి.లీల, డాక్టర్ దిగుమర్తి రఘునాథరావు, డాక్టర్ పి. శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ డి. విద్యాసాగర్, డాక్టర్ ప్రియాంక, నాగేంద్రబాబు తదితరులున్నారు.

## విజయనగరం జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్‌కు విశేష స్పందన



**విజయనగరం టౌన్, జూలై 7, మేజర్ న్యూస్:** ది విజయనగరం చదరంగం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన జిల్లాస్థాయి ఓపెన్ చెస్ గవర్నమెంట్ కు విశేష స్పందన లభించింది .ఉడా కాలనీ బంగారమ్మ గుడి దగ్గరలో గల ఎన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో 0-7,-0-9, 0-11,0-13, 0-15,0-17,0-19 వయస్సు గల గ్రూపుల వారికి టోర్నమెంట్ నిర్వహించారు .పోటీలను కమిటీ సభ్యులు ఎన్ బంగారు బాబు,ఈపు విజయ్ కుమార్, సన్నీ మాస్టర్ ,సముద్రాల గురు ప్రసాద్, ఎస్ వి ఎస్ రామకృష్ణ, ఆర్ వి తిరుపతి రావులు ప్రారంభించారు. చీఫ్ ఆర్బిటర్‌గా రవికుమార్ వ్యవహరించారు.

## విజయవంతమైన ఉమా నారాయణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**ఆనందపురం, జూలై 7, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం లోడగలవాని పాలెంలో ఉమా నారాయణ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన మెగా మెడికల్ క్యాంపులో ముఖ్యఅతిథిగా హాజరైన, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు ఈయన చేతుల మీదగా రోగులకు మందులు ,పంచటం జరిగింది, సుమారు500 మందికి పైగా, వైద్య పరీక్షలు చేయించుకున్నారని, వర్తమాన సినీ దర్శకుడు బమ్మిడి శ్రీ తారక్ తెలిపారు ,శ్రీ తారక్ మాట్లాడుతూ మజీ జెడ్పిటిసి బమ్మిడి ఉమా సూర్యనారాయణ తన తల్లిదండ్రుల పేర్ల మీద, ఈ ట్రస్ట్ నడిపించడం సంతోషమని, ఈ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించమన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంట శ్రీనివాసరావు వచ్చి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషమని శ్రీ తారక్ తెలిపారు ఈ కార్యక్రమంలో, టిడిపి భీమిలి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు చిక్కాల, విజయ్ బాబు మహంతి శివాజీ, మీసాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కస్పా పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక

### అప్పట్టి గురువులును సత్కరించిన విద్యార్థులు



**విజయనగరం కలెక్టరేట్, జూలై 7, మేజర్‌న్యూస్:** విజయనగరం పట్టణం లోని స్థానిక కస్పా పురపాలకోన్నత పాఠశాలలో చదివిన 2004 10 వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు 20 ఏళ్ళు తర్వాత మళ్ళీ పాఠశాలలో ఆత్మీయ కలయిక కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారికి చదువు నేర్పిన గురువులను పిలిచి వారిని ఉచిత రీతిన సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి విద్యాభ్యాసం సమయంలో వారి గురువులు తో పాఠశాలలో గడిపిన ఆనందమయా విషయాలను గుర్తుచేసుకున్నారు. అదే విధంగా గురువులు కూడా మాట్లాడుతూ 20 ఏళ్ళు తర్వాత తమని గుర్తు పెట్టుకొని ఇంతమంది పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి సత్కరించటం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు. అప్పట్టి విద్యార్థులు కి ఇప్పటి విద్యార్థులుకి చాలా తేడా ఉంది అని విద్యార్థుల్లో గురువును గౌరవించాలి అనే సంస్కృతి తల్లిదండ్రులు పెంపొందించాలి అని తెలిపారు. ఇప్పటి విద్యార్థులు సోషల్ మిడియా మోజులో పడి వారి జీవితం నాశనం చేసుకుంటున్నారు అని, కబ్బాట్టి తల్లిదండ్రులు పిల్లలు పట్ల ప్రేత్యేక శ్రద్ధ కనబరిచినప్పుడే పిల్లలు ప్రయోజుకులు అవుతారు అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు అయిన నాయుడు, సన్యాసిరావు, బివి.గోపాల్ రావు, వంక రమణ, నాగేశ్వరి, కాంచన, మాధురి, నాగలక్ష్మి, గోపాల్ టీచర్లును పూర్వ విద్యార్థులు సత్కరించి ఆనందంగా గడిపారు.

## రథయాత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అదితి గజపతి రాజు



**విజయనగరం కలెక్టరేట్, జూలై 7, మేజర్‌న్యూస్:** విజయనగరం దాసన్నపేట లో జరిగిన శ్రీ జగన్నాథస్వామి రథయాత్ర వేడుకలలో ఆదివారం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు.స్థానికులు ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజుకు ఘన స్వాగతము పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మి వర ప్రసాద్, ప్రసాదుల కనకమహాలక్ష్మి, కర్రో తు వెంకట నరసింగ రావు, నా ఊరు విజయనగరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## జవాన్లకు బ్రహ్మ కుమారిస్ ఘన స్వాగతం



**బొబ్బిలి, జూలై 7, మేజర్‌న్యూస్:** బొబ్బిలి ప్రజా పితా బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం సంస్థ కేంద్ర ఇంఛార్జ్ శ్రీ బి . కె . రాజేశ్వరి అక్కయ్య ఆదివారం బ్రహ్మ కూమారిస్ దివ్యానుభూతి జ్ఞాన మందిరం బొబ్బిలి లో ఎక్స్ పారా మిలటరీ జవాన్లకు బాబా పరిచం ఇస్తూ జవాన్లు దేశ రక్షణలో ఉన్నవారు మరియు సర్వీస్ నుంచి విరామం చేసిన వారికి మానసిక ఒత్తిడి ఏవిధంగా తొలగించు కావాలి, రిలీఫ్ అయ్యే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసిన స్టేట్ కో ఆర్డినేటర్ శ్రీ వి..హరినాథ్ జిల్లాల అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన కాలువ పూడిక తీత పనులు



**నరసన్నపేట, జూలై 7, మేజర్‌న్యూస్:** రానున్న ఖరీఫ్ పంటకు పూర్తిస్థాయిలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి నిరంతరం తనదైన శైలిలో ముందుకు సాగుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితో నరసన్నపేటలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించడంలో ప్రధాన భూమిక పోషించి కాలువలలో ఉన్న పూడికతీత పనులకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిన నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి నియోజకవర్గంలోని చివరి ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఆ కార్యక్రమంలో భాగంగా కాలువలో పూడిక తీత పనులు యుద్ధ ప్రాతిపదికన దేశవానిపేట మీదగా రావులవలస వరకు కాలువ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.చిట్టచివరి భూములకు సైతం సాగునీరు అందేలాగా చర్యలు తీసుకోవాలని సాగునీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని, గుర్రపు డెక్క , పూడికతీత పనులు, మరమ్మత్తు పనులు అవసరమైతే యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించిన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. అధికారులు దానికి తగ్గట్టు ఏర్పాట్లు చేసి కాలువలో పూడికతీత పనులను నియోజకవర్గం మొత్తం సాగునీటి కాలువల్లో నిర్వహిస్తున్నారు.

# జగన్నాథ రథచక్రాలు కదిలాయ్

**-కొత్త రథానికి శోభూకులు అద్ది ప్రారంభం -ఆధ్యాత్మిక చింతన అందరిలో ఉండాలి.. ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



**పార్వతీపురం, జూలై 7, మేజర్‌న్యూస్:** పార్వతీపురం పట్టణానికి మంచి రోజులు మొదలయ్యాయి. పాత జగన్నాథుని రథం మూలకి చేరడంతో ఎవరూ పట్టించుకోకపోవడం మూలంగా గత కొన్ని సంవత్సరాలుగా జగన్నాథ స్వామి రథయాత్ర తీసుకొట్టుగా జరిగిన విషయం పట్టణ పరిసర ప్రాంత భక్తులకు తెలిసిందే. ఈ ఏడాది పట్టణ ప్రముఖులతో పాటు నాయకులు ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో ముందుకు వచ్చి ఎలా అయినా జగన్నాథ స్వామి ఊరేగింపు కొత్త రథాన్ని తయారుచేసి పూర్వవైభం వచ్చేలా పార్వతిపురంలో రథయాత్ర కొనసాగించాలన్న సంకల్పంతో ముందు పడడంతో ఈ ఏడాది నూతన రథానికి సోభకులు దిద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహా కార్యానికి పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర హాజరై భక్త జన సంద్రం నడుమ అందరిని ఉర్రూతలూగిస్తూ జగన్నాథ రథచక్రాలు అడుగులు ముందుకెళ్లడంలో తన వంతు పాత్రను పోషిస్తూ ప్రజల్లో ఒకడిగా భక్తుల్లో ఒక భక్తునిగా కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ముందుగా సుభద్ర బలరాముడు బలబద్రస్వామిని ప్రత్యేక పూజలు గావించి భక్తజన సందోహం నడుమ ఊరేగింపు కార్యక్రమానికి నూతన రథంపై ప్రతిష్టాపించి పూజలు నిర్వహించారు.

అనంతరం భక్తులు జగన్నాథ స్వామి ఆలయం నుండి గుండిచ్చే మందిరానికి రథయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తి భావం ఆధ్యాత్మిక చింతన అవసరమని వాటితోనే సమాజంలో శాంతిభద్రతలు సమకూర్తాయని ఎక్కడ ఎటువంటి తన పర బేధాలు తాగు లేకుండా అందరూ ఒకతాటిపై వచ్చి జగన్నాథుని రథయాత్ర శోభాయ మానంగా సాగేలా సహకరించాలని పిలుపునిచ్చారు. ఇంతటి మాత్రా కార్యక్రమానికి తానును ఆహ్వానించినందుకు పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. కార్యక్రమం ఆద్యాంతం పట్టణ పుర పెద్దలు మేధావులు భక్తులు అధిక సంఖ్యలో హాజరై జగన్నాథ నామస్మరణ గావించి రథాన్ని నడిపించడం కనిపించింది. ఎక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు అల్లర్లు చోటు చేసుకోకుండా పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పటిష్ట బందోబస్తును చేపట్టారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థిగా మారిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**-విద్యతోపాటు ఆరోగ్యము అవసరమే -జోగంపేట గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే**

**పార్వతీపురం, జూలై 7, మేజర్‌న్యూస్:** విద్యాధికుడైన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర స్వతహాగా పాఠశాలల నిర్వహణ విద్యార్థుల పట్టుపై అవగాహన కలిగి ఉండటం సహజం. దాంతో ఆదివారం ఉదయం పార్వతిపురం నియోజకవర్గ సీతానగరం మండలం జోగంపేట పొద్దగల స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ ను అకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సమయంలో ఒక దశలో ఉపాధ్యాయునిగా మరో దశలో విద్యార్థిగా మరోమారు అన్నిటికీ మించి సంరక్షకునుల వివిధ రూపాలలో తనిఖీలు చేపట్టి విద్యార్థులకు పాఠ్యాంశాలపై ఉన్నపట్టు పరిశీలించి విద్య సంవత్సరం మొదటి దశలో ఉన్నందున పూర్తిస్థాయిలో ఏడాది పాటు పాఠ్యాంశాల బోధన చదువు ఇతరత్రా అంశాలపై కార్యాచరణ రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు వెళితే పరీక్షా సమయాల్లో విద్యార్థులు తడబాటుకు లోన్ కాకుండా ప్రశాంతంగా ఉంటారని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సూచించారు. ఆదివారం తన పర్యటనలో భాగంగా ఆశ్రమ పాఠశాలను సందర్శించి పలు అంశాలపై కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఉత్సాహం క్రమశిక్షణ చిత్తశుద్ధికి కట్టుబడి ఉండి ముందుకు పోవాలని సూచించారు. విద్యార్థులతో మమేకమై తాను ఒక విద్యార్థిగా ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు విని సంతృప్తి వ్యక్తం చేయడం కనిపించింది. విద్యుత్ తో పాటు ఆరోగ్యం కూడా అవసరమే.. విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే అవసరమని అందుకు తగిన పౌష్టికాహారం తీసుకోవాలని స్వచ్ఛమైన



పరిశుభ్రమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు మరింత ముఖ్యంగా వర్షాకాలం నేపథ్యంలో త్రాగేందుకు కాచి చల్లార్చిన నీరు అందుబాటులో ఉంచాలని దోమల బెడద లేకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉస్తూ పొడి వాతావరణాన్ని కల్పించి విద్యార్థుల అనారోగ్యానికి పాల్కాకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. దురదృష్టవశాత్తు అనారోగ్యానికి విద్యార్థులు పొందితే వెంటనే సమీప ఆసుపత్రికి తీసుకువెళ్లి మెరుగైన వైద్యం అందించాలని వసతి గృహాల్లో అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఉపాధ్యాయుల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బార్నాల సీతారాం రౌతు అప్పలనాయుడు సత్యనారాయణ తో పాటు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలకలం రేపుతున్న దారి దోపిడీ

### మహిళ మెడలో ఉన్న పుస్తెలు తాడు దోపిడీ



**బొబ్బిలి, జూలై 7, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం సాయింత్రం 5 గంటల సమయంలో ఆదివారం కారాడ కన్నవారి ఇంటి నుండి నడుచుకొని అత్తవారింటికి ఆనవరం వెళుతున్న మహిళ చెరుకు పార్వతిని గుర్తు తెలియని వ్యక్తులు దారిదోపిడి పాల్పడిన ఘటన వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే ఎవరో వెనక నుండి వచ్చి రాయితో మొహం పై కొట్టి మూడున్నర తులాల బంగారం తాడు, చెవిటి లోనివి తీసి పారిపోయినట్లు తెలిపారు.

## నేడు మహానేత వైయస్ రెడ్డి 75వ జయంతి



**ఆనందపురం, జూలై 7, మేజర్‌న్యూస్:** ఆనందపురంలో రాజశేఖర్ రెడ్డి, జయంతి పురస్కరించుకొని ఉదయం 9:30 గంటలకు వేములవలస జంక్షన్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జయంతి వేడుకలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు జడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు పార్టీ కార్యకర్తలు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం ఓ ప్రకటనలో తెలిపారు.

## చోడవరంలో ఘనంగా జగన్నాథ స్వామి రథోత్సవం



**చోడవరం, జూలై 7, మేజర్‌న్యూస్:** బలబద్ర సుభద్ర సమేత జగన్నాథస్వామి రథోత్సవం చోడవరంలో సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు, వేద పండితులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించి, రథయాత్రను ప్రారంభించారు. కేశవ స్వామి ఆలయం నుండి జగన్నాథుని రథయాత్ర సన్నాయి, డోలు వాయిద్యాలు, చిన్నారుల కోలాటం ప్రదర్శన, భక్తుల జై జగన్నాథ్ ఘోషతో, భక్తి పారవస్యంతో చోడవరం పట్టణ ప్రధాన రహదారి, వీధులలో సాగింది.రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు, చోడవరం పట్టణవాసులు పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని జగన్నాథుని దర్శించారు. కాగా బలభద్ర ,సుభద్ర, సమేత జగన్నాథ స్వామి వారి దశావతారాలలో భాగంగా నేడు 8 వతేదీ సోమవారం తొలి రోజు మత్స్య అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## యువకులు శ్రమదానంతో రహదారి బాగు

### కలిగొట్ల వంతెన పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి



**దేవరాపల్లి, జూలై 7 మేజర్‌న్యూస్:** మండలంలోని కలిగొట్ల గ్రామం సమీపంలో శారద నదిపై వంతెన నిర్మించి సుమారు ఆరు సంవత్సరాల గడుస్తున్నప్పటికీ ఇరువైపులా అప్రోచ్ రోడ్డు వేయకపోవడంతో మాడుగుల నియోజకవర్గ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఇటు నుంచి వైజాగ్ వెళ్లాలన్న అటు నుంచి మాడుగుల రావాలన్న అతి తక్కువ దూరం, అలాగే ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది ఉండకపోవడంతో ఈ రహదారి పై మాడుగుల నియోజకవర్గంలోని మాడుగుల, చీడకాడ,కె. కోటపాడు, దేవరాపల్లి మండలాలు గ్రామాల్లో ప్రజలకు ఈ రహదారి ప్రధానం. ఈ రహదారిలో ఎక్కువగా ప్రయాణికులు ప్రయాణించడం వలన కలిగొట్ల శారదానదిపై బ్రిడ్జి కోట్ల రూపాయాలతో నిర్మించినప్పటికీ ఈ బ్రిడ్జికి ఇరువైపులా రహదారి వెయ్యిక పోవటంతో తాత్కాలికంగా కలిగొట్ల యువకులు ఇరువైపులా మట్టి వేసి కాస్తా వాహనాలు రాకపోకలు అనుకూలంగా చేశారు.

అయనప్పటికి వర్షాలు పడినప్పుడు వేసిన మట్టి కొట్టుపోతుంది. అలా కొట్టు పోయినప్పుడు వాహనదారులు తమ వాహనాలు అదుపుతప్పి ఎంతో మంది పడిపోవటంతో అనేక ప్రమాదాలు జరిగాయి. ఇది గమనించిన కలిగొట్ల యువకులు ఆదివారం సూమారు 15 వేలు రూపాయలు యువకులు సొంత ఖర్చుతో క్రషర్ మట్టి వేసి శ్రమదానం చేశారు .గత ప్రభుత్వంలోనైనా ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చింది కనుక ఇప్పటికైనా ఈ బ్రిడ్జికి ఇరువైపులా రహదారి పూర్తి చేసి ఈ రహదారిపై ప్రయాణించే ప్రజలు అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరారు.

## చెట్ల తాండ్రలో వర్షం కోసం ప్రత్యేక పూజలు



**సంతబొమ్మాలి, జూలై 7, మేజర్‌న్యూస్:** మండలంలో చెట్ల తాండ్ర పంచాయితీ పాండవులు మెట్ట వద్ద శ్రీ బాలకృష్ణ బాబా వారి సన్నిధిలో పరవస్తు అయ్యావారు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద పూజా కార్యక్రమాలు చేపట్టి వరద పాశం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా లేకపోవడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని భావించి వర్షాలు మెండుగా కురవాలని రైతుల సుభిక్షంగా ఉండాలని గ్రామస్తులు పాండవుల మెట్ట వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంగ అసిరి నాయుడు, పాపారావు, సింహాచలం, కృష్ణమూర్తి, నరసింహమూర్తి, చెక్క రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అభిమానుల కోలాహలం నడుమ ఘనంగా

## కృష్ణ దాస్ జన్మదిన వేడుకలు



**నరసన్నపేట, జూన్ 7, మేజర్‌న్యూస్:** మాజీ డిప్యూటీ సీఎం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ జన్మదిన వేడుకలు ఆదివారం ఉదయం మబగాం గ్రామంలో అభిమానుల కోలాహలం నడుమ అత్యంత ఘనంగా నిర్వహించారు. నాలుగు మండలాల నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో వచ్చి అభిమాన నాయకుడు ధర్మాన కృష్ణ దాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో నాయకులు కార్యకర్తలుతో మబగాం వీధులు కిక్కిరిసి పోయాయి . మండల నాయకత్వం వారీగా వచ్చి కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువలుతో అభిమాన నాయకుడు క్రిష్ణ దాస్ శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు , పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు, కూడా ఉన్నారు.

## ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు



**విజయనగరం బ్యూరో, జూలై 7, మేజర్‌న్యూస్:** వ్యవసాయ శాఖ విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం ఆధ్వర్యంలో నగరంలోని కర్షకరత్న ఆగ్రో కెమికల్స్ లో ఆదివారం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, సూక్ష్మ పోషకాల నిల్వ పట్టికలను భౌతిక విలువల పట్టికలను సమగ్రంగా తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారి సమక్షంలో తనిఖీలు చేసి నివేదికలు అందించినట్టు వ్యవసాయ అధికారి తెలిపారు. విజిలెన్స్ డి.ఎస్.పి. తాతా రావు, వ్యవసాయ శాఖ ఏ.డి. గంగాధర్ తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.3 94 లక్షల విలువ చేసే ఎరువులకు సంబంధించి సమగ్ర నివేదిక చేసి నమూనాలు తనిఖీ కోసం పంపినట్లు తెలిపారు.

## నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా



**విజయనగరం కలెక్టరేట్, జూలై 7, మేజర్‌న్యూస్:** కలెక్టర్ కార్యాలయం ఎదురు గా జరుగుతున్న గో వధ కేంద్రాలను ముసివేయాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరుగుతుంది అని ఆంధ్ర ప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య అధ్యక్షులు, జీవబంధు లోగిశ రామ కృష్ణ అన్నారు. ఆదివారం గో సంరక్షణ కార్యాలయం లో జరిగిన సమావేశం లో మాట్లాడుతూజిల్లా కేంద్రం లో జిల్లా కలెక్టర్, యస్. పి. కార్యాలయాల ఎదురుగా గోవులను చంపి విదేశాలకు ఎగుమతి చేయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. హిందువులు, హిందూ సంఘాలు, గో ప్రేమికులు పాల్గొని గోవులను రక్షించు కోవాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశం లో హిందూ సంఘ నాయకులు మజ్జి రామారావు, సాయికుమార్, వి. నాగరాజు శర్మ, ఏ.నారాయణమూర్తి, అమర రామకృష్ణ, లోకేష్ బాబు, గోసంరక్షణ నాయకులు మద్దిల సోంబాబు, నీలాపు దేవి, రాజకుమారి, ఉప్పాడ పైడితల్లి, కె. సత్యనారాయణ, లో గిశ శశిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుకతో అందరికీ మేలు



**మెలియాపుట్టి, జూలై 7, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు ఇసుక అందుబాటులో లేక గత ఐదేళ్ళగా పేదవాడు గూడు కూడా కట్టుకోలేని పరిస్థితి నెలకొని ఉండేదని టిడిపి జిల్లా అధ్యక్షుడు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అన్నారు. ఆదివారం మెలియాపుట్టి మండలం చాపర గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... తెలుగుదేశం పార్టీ తీసుకొన్న ఉచిత ఇసుక విధానం తో రాష్ట్రములో ప్రతి ఒక్క కార్మిక, కర్షక వ్యవస్థ, ప్రజలందరికీ లాభసాటీ తో ముందుకు పోతుందన్నారు.గత ఐదేళ్ళుగా వైకాపా ప్రభుత్వం ఇసుక ద్వారా అక్రమ ధనం సంపాదించి ఆర్థికంగా వైకాపా నాయకులు స్థిరపడ్డారు. పేద ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచలేకపోయారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది కావున ఇకపై చంద్రబాబు నాయుడు గా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపట్టబోయే ప్రతి కార్యక్రమం పేదప్రజలకి ఆనందాన్ని సంతోషాన్ని ఇచ్చేదిగా ఉంటుందన్నారు. ఆయనతోపాటు కూటమి నాయకులు ఉన్నారు.

**CHANGE OF NAME**

I, **ANITHAPRIYA**, Spouse of No. **15778043A** Rank: **HAV/OPR**, Name: **SHANMUKHA RAO CHADUVULA**, residing at LINGALAVALASA Village & Post, TEKKALI Mandal, SRIKAKULAM District, ANDHRA PRADESH State, have changed my name from **ANITHAPRIYA** to **ANITHAPRIYA CHADUVULA**, vide Affidavit dated 25-05-2024, sworn before Cspatnaik, Notary (within in the jurisdiction of JCI's Court, Tekkali).

**CHANGE OF NAME**

I, **ADHILAXMI CH**, Mother of No. **15778043A** Rank: **HAV/OPR**, Name: **SHANMUKHA RAO CHADUVULA**, presently residing at LINGALAVALASA Village & Post, TEKKALI Mandal, SRIKAKULAM District, ANDHRA PRADESH State, have changed my name from **ADHILAXMI CH** to **CHADUVULA ADHILAXMI** vide Affidavit dated 25-05-2024, sworn before Cspatnaik, Notary (within in the jurisdiction of JCI's Court, Tekkali).

**CHANGE OF NAME**

I, **ATCHANNA CH**, father of No. **15778043A** Rank: **HAV/OPR**, Name: **SHANMUKHA RAO CHADUVULA**, presently residing at LINGALAVALASA Village & Post, TEKKALI Mandal, SRIKAKULAM District, ANDHRA PRADESH State, have changed my name from **ATCHANNA CH** to **CHADUVULA ATCHANNA** vide Affidavit dated 25-05-2024, sworn before Cspatnaik, Notary (within in the jurisdiction of JCI's Court, Tekkali).

## మొక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జూలై 07, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణం లో మొక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి మున్సిపాలిటీ పరిధి శింగారపువీధి లో వెలసి ఉన్న శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు ఎస్ వి రమణ మూర్తి మరియు మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు రేవళ్ళ కిరణకుమార్ ఆధ్వర్యంలో ట్రెజరర్ వివిఎన్ శర్మ పర్యవేక్షణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు(బేబీ నాయన) మరియు జనసేన రాష్ట్ర వర్కింగ్ సెక్రటరీ బాబు పాలూరు పాల్గొన్నారు. ముందుగా బేబీ నాయన చేతుల మీదుగా ఎలిఫెంట్ ట్రీ (నూరు వరహాలు) మొక్కను నాటి బొబ్బిలి పుర ప్రజలకు ఆపరేషన్ ట్రీ ప్లానిటేషన్(ఓటిపి )పేరుతో సవాలు విసురుతూ పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతూ భూమి చల్లదనానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మరియు వార్డ్ కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు గ్రీన్ బెల్ట్ సొసైటీ కి 5000/- రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ బెల్ట్ సభ్యులు వనమిత్ర కృష్ణ దాస్,గోవింద నాయుడు,ఎం వెంకట నాయుడు, లక్ష్మణరావు, రమేషు, అప్పలనాయుడు,సిహెచ్ బాలభాస్కరరావు మరియు మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జగన్నాధ స్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

**లక్కవరపు కోట, జూలై 07, మేజర్‌న్యూస్:** మండలం లో ఆదివారం జగన్నాధ స్వామి రధయాత్ర ఒడిస్సా లోని పూరి జగన్నాద స్వామి ఆలయం లో ప్రారంభ మయిన దృస్యా మండల కేంద్రం లో జగనాధుని ఉత్సవ విగ్రహాల వూరేగింపు వైభవంగా నిర్వహించారు ఈ వురేగింపు మేళ తాళాల మధ్య భక్తులు నిర్వహించారు ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇక్కడ జాతీయ రహదారికి బ్రేకులు వేయాల్సిందే



**పూసపాటిరేగ, జూలై 07, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పూసపాటిరేగ జాతీయ రహదారి గతకల మయంగా మారడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. చెన్నై నుంచి కలకత్తా వెళ్లే జాతీయ రహదారి మార్గం వాహనాల ప్రయాణాలకు సుఖమయంగా ఉంటుందని అందరూ భావిస్తుంటారు. కానీ మండల కేంద్రమైన పూసపాటిరేగలో అర కిలోమీటర్ మేరా రహదారికి ఎటువంటి పనులు చేయకపోవడంతో రహదారి అంతా పూర్తిగా పాడై గత కలమయంగా మారింది. దీనితో ఈ మార్గం గుండా వెళ్లాలంటేనే వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. నిత్యం కొన్ని వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్న మార్గంలో రహదారి పూర్తిగా అధ్వానంగా మారడంతో ప్రయాణాలు నరకప్రాయంగా మారాయి. గుంతలు గుంతలు గా ఉన్న మార్గంలో వెళ్లాలంటే వాహనాల ప్రమాదాలు కూడా జరిగిపోతున్నాయి. పరిస్థితి ఇంత అద్వానంగా ఉన్నప్పటికీ అటు హైవే అధికారులు గానీ, ఇటు ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాతీయ రహదారికి ఇరువైపులా జాతీయ రహదారిని ఆక్రమించి మరి దుకాణాలు వెలిసిపోవడంతో వాహనాలు రాకపోకలు సాగించడం కూడా కష్టతరంగా మారింది. దుకాణాలు ముందు ముందుకు జరిగిపోవడంతో హైవే మీద నిలబడాలంటేనే ప్రయాణికులకు స్థలం లేని పరిస్థితి ఏర్పడింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి విశాలమైన హైవే రహదారిని మార్గం సుగమం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం



**అరకులోయ, జూలై 7, మేజర్‌న్యూస్:** అరకులోయ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటయింది. స్థానిక పర్యాటక అభివృద్ధి సంస్థ మయూరి రిసార్ట్స్ వద్ద యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులంతా సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అరకులోయ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ గా రెవరెండ్ వి.ప్రసాద్ పాల్, వైస్ ప్రెసిడెంట్ గా రెవరెండ్ పి. షద్రక్, జనరల్ సెక్రటరీగా రెవరెండ్ బీఈ సంజీవకుమార్, జాయింట్ సెక్రటరీగా రెవరెండ్ వి.ప్రదీప్, ట్రెజరర్ గా రెవరెండ్ కె.సామ్యూల్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా రెవరెండ్ వి.ప్రభుదాస్, కన్వీనర్ గా రెవరెండ్ కె.ఎస్. బాబురావు, కార్యనిర్వాహక సభ్యులుగా కె.ఏలియా రాజు, బి.జాన్, కె. గురుమూర్తి,జె.శ్యామలరావు,పి.దేవానంద్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం సమావేశమై దైవజనులు ఐక్యమత్యంగా ముందుకు సాగాలని తీర్మానించింది.

## బుద్ధ పూర్ణిమ కార్యక్రమంలో పాల్గొన్న లోతుగెడ్డ



**కొత్తూరు, జూలై 7, మేజర్‌న్యూస్:** కొత్తూరు భారతీయ విజ్ఞాన కేంద్రం ఉన్నత పాఠశాల లో నిర్వహించిన బుద్ధ పూర్ణిమ కార్యక్రమంలో దేశం సీనియర్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ సారనాద్ లో బుద్ధ పౌర్ణమి రోజున ఇచ్చిన మొదటి ఉపన్యాసం సందర్భంగా గౌరవార్ధంగా బుద్ధులు ఈ దినం పండగ జరుపు కొంటారని అయనన్నారు. యోగ సాంప్రదాయంలో సప్త ఋషులకు యోగ ప్రసారాన్ని ప్రారంభించి నందున, శివుడు మొదటి గురువు గా మారిన సందర్భంగా ఈ రోజు బుద్ధ పూర్ణిమ పండగ జరుపు కొంటారని అన్నారు. గౌతమ బుద్ధుని సూక్తులు ప్రతీ ఒక్కరు ఆచరిస్తే అహింసావాదం పెరుగుతుందని అన్నారు. ప్రతిఒక్కరు కొంత మేరకు బుద్ధుని సూక్తులు ఆచరిస్తే శాంతియుతం గా నాడచుకోవడం అలవాటు చేసుకోవవచ్చునని అన్నారు. బుద్ధుని చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఆర్ యస్ యస్ విభాగ సేవా ప్రముఖులు సత్య, విశ్వహిందూ పరిషత్ జిల్లాసహ కార్యదర్శి గేదెల మన్మధరావు, పార్వతీపురం మన్యం జిల్లా గ్రామ వికాస్ ప్రముఖ్ హిమగిరి మాస్టర్, మాజీసర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు (తాత బాబు ) యల్ భగవాన్ దాసు నాయుడు, బి వి కె ప్రిన్సిపాల్ కలమట శ్రీరాములు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బేబినాయనను స్నేహ పూర్వకంగా కలసిన కేంద్ర పారామిలిటరీ విశ్రాంతి బలగాలు



**బొబ్బిలి, జూలై 07, మేజర్‌న్యూస్:** వివిధ రంగాలలో దేశ సేవ చేసి విరామ సైనికులు బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) కి అత్యధిక మెజారిటీతో విజయం సాధించినందుకు హృదయ పూర్వక శుభా కాంక్షలు తెలియచేసారు. బేబీ నాయన పేరు మేము దేశ రాజధాని ఢిల్లీలో విన్నాం ఇప్పుడు బేబీ నాయన కి స్వయంగా సన్మానం చేసే భాగ్యం కలిగించారు అని మాజీ అసిస్టెంట్ కమాండెంట్(మినీ) బీఎస్ఎఫ్ స్టేట్ కో ఆర్డినేటర్ వి. హరినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో బేబీ నాయన వంటి ఉత్తమ సేవకులు ఉండటం మన అదృష్టం ఎమ్మెల్యే పదవిలో లేకుండా ప్రజా సేవ చేసి అంత మంది హృదయంలో స్థానం సంపాదించారు. దేశ సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ జవాన్లు బేబీ నాయన మా అని చాలా సంతోషంగా ఉత్సహంగా డ్యూటీ చేస్తున్నారు. బేబీ నాయన ఇంకా మంచి మంచి సేవలు చేయాలని కోరుతూ మంత్రి పదవులు లభించాలని మా సిఏపిఎస్ జవాన్లకు రావల్సిన సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తారని వినయ పూర్వక ప్రార్ధన, మా కోసం కేంద్ర ప్రభుత్వం ఆర్మీ తరహా అన్ని సదుపాయాలు పారా మిలటరీ బలగాలుకు అందించేలా బేబినాయన ను కోరారు. ఆర్మీ తరహ పథకాలు అంటే మాకు సైనిక్ బోర్డ్ లేదు, హాస్పిటల్ సౌకర్యం లేదు, క్యాంటీన్ సౌకర్యం లేదు, ఎక్స్ కోటా లేదు, మా పిల్లల చదువులకు రిజర్వేషన్ లేదు ప్రభుత్వ వెస్ట్ లాండ్ ఇవ్వడం లేదు హౌస్ టెక్స్ మినహాయింపు లేదు ఇవ్వని మాకు ఇవ్వమని కేంద్ర ప్రభుత్వం జీవో జారీ చేసిన మ ఇంతవరకు మాకు మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదు. బీజేపీ , జన సేనా, టీడీపీ కలసి కూటమి ప్రభుత్వము ఏర్పడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి హయాంలో మాకు న్యాయం చేస్తారని బొబ్బిలి రాజు బేబీ నాయన న్యాయం చేస్తారని మా నమ్మకం. బేబీ నాయన ఆశీసులుతో 300 గజాల స్థలం మాకు ఇప్పిస్తే మేము మా ఆఫీస్ కట్టుకొని మా కార్య కలాపాలు చేసుకోగలం అని జీవితాంతం మా పిల్లలు బేబీ నాయన పేరు చెప్పుకుంటారు. ఈ కార్యక్రమానికి హాజరైన మన రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీ వి. హరినాథ్ మరియు విశాఖ ప్రెసిడెంట్ శ్రీ రామారావు,శ్రీకాకుళం ప్రెసిడెంట్ కె.రాము, విజయనగరము ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాసరాజు, జిల్లాల సెక్రెటరీ లు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. బొబ్బిలి రాజు మా విన్నపం విని మా పారా మిలటరీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీస్ కోసం తాత్కాలికంగా ఒక భవనం ఇస్తామని హామీ ఇచ్చారు. మిగతా సంక్షేమ పథకాలు ముఖ్య మంత్రి వర్యులుకు చెప్పి చేసే ప్రయత్నం చేస్తానని స్పష్టంగా చెప్పారు.

# జూలై 13 న తోటపల్లి పాత (ఓల్ట్)బ్యారేజ్ కుడి ఎడమ కాల్వల ద్వారా 40 వేల ఎకరాల సాగు భూమికి నీరు విడుదల



**వంగర, జూలై 7, మేజర్‌న్యూస్:** తోటపల్లి పాత (ఓల్డ్) బ్యారేజ్‌కుడి, ఎడమ కాల్వలద్వారా విజయనగరం, మన్యం పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల్లో గల 8 మండలాల్లో గల 40 వేల ఎకరాల సాగు భూములకు సాగునీరు విడుదలచేయనున్నారు. ఈ మేరకు తోటపల్లి ఇంజనీరింగ్ అధికారులు ఈవిషయాన్ని వెల్లడించారు. కుడి కాల్వ ద్వారా వంగర, గరుగుబిల్లి, బలిజిపేట మండలాల్లో గల సుమారుగా 9 వేల ఎకరాల సాగు భూమికి నీరందించనున్నారు. ఎడమప్రధాన కాల్వద్వారా గరుగు బిల్లి,జియ్యమ్మవలస, వీరఘట్టం,బూర్జ,తదితర ఐదుమండలాల్లో 31వేల పైచిలుకసాగు భూములకు నీరందించనున్నట్లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారితెలిపారు. నాడు తోటపల్లి ఓల్డ్ బ్యారేజ్ గరుగుబిల్లి మండలంలో ఉంది. పాత తోటపల్లి ఆనకట్ట1908 లో నాగావళి నదిపై తోటపల్లి రెగ్యులేటర్ నిర్మించబడింది. దీని ద్వారా 64,000 ఎకరాలకు నీరు అందించే సామర్థ్యం ఉండేది. ఈ రెగ్యులేటర్ స్థానంలో ప్రస్తుత ఆనకట్టను నిర్మించారు. ఈ ఆనకట్టకు 2.51 టి.ఎం.సి ల నీరు నిల్వచేసే సామర్థ్యం ఉంది. ఇది అదనంగా 56,000 ఎకరాలకు నీరు అందించే సామర్థ్యం కలిగి ఉంది. ప్రస్తుతం ఆయకట్టు రైతులు ఇటు కాల్వల నుండిసాగు నీరు విడచిపెట్టకపోవటం,వర్షాభావ పరిస్తితులు వల్ల ఈమండలంనకు సంబంధించి సుమారుగా ఐదువేల ఎకరాల ఆయకట్టు పంటపొలాలకుసంధించిన నారు మల్లు,వరిఎద చేలు ఎండి పోయి ఎర్రభారటం వల్లతో రైతులు తీవ్రఆందోళనచెందుతున్నారు. గత 15,20 రోజులు క్రితం కురిసిన వర్షాలకు రైతులు వరి నారు తయారుచేసి వరి నారు కోసం విత్తనాలు చల్లటం,అదేవిదంగా చాలా గ్రామాల్లో వరిఎదలు వేయటం చేశారు. వేసిన నుండి ఇంతవరకూ వర్షాలు కురవకపోవడం,తోటపల్లి ఓల్డ్ బ్యారేజ్ నుంచినీరు విడుదలచేయకపోవటంవల్ల వరి నారు మల్లు,వరి ఎదచేలు పూర్తిగా నీరు లేక ఎండి,ఎర్ర బారటం వల్ల కాల్వ ఆయకట్టు సాగురైతులు దిక్కు తోచని స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారు. ఈనెల 13 వరకూఈ నారుమళ్లు,ఎదచేలు ఎలాఉంటాయో నన్నఆందోళనచెందుతున్నారు. ప్రస్తుతం రైతులు నీటికోసం కోటిఆశలుతో ఎదురు చూస్తున్నారు. మండలంలో వీవీ ఆర్పేట,జెకెగుమ్మడ,పెద రాజులగుమ్మడ,చిన రాజుల గుమ్మడ, రుసింగి, కొప్పరవలస, బంగరువలస, కొత్తవలస,మద్దివలస, కొప్పర,కొండ చాకరాపల్లి, తలగాం, ఎం.సీతా రాంపురం, శివ్వాం, వంగర గ్రామాల్లో ఐదు వేల ఎకరాల పంట పొలాల వరకూ సాగు నీరు అందించవలసి ఉంటుంది.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### -అనతి కాలములోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

### -సామాజిక న్యాయ పోరాటానికి ఊపిరి పోసింది ఎమ్మార్పీఎస్ ఉద్యమమే

**పాలకొండ, జూలై 7, మేజర్‌న్యూస్:** మాదిగ జాతి చిరకాల వాంఛ అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు త్వరలోనే చట్టబద్ధత కలిగి మాదిగ జాతి ప్రజల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు చిగురించబోతున్నట్లు మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు అలజంగి చిన్నారావు అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక కస్పా వీధిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మార్పీఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే ఒక జాతి అభివృద్ధి కొరకు 30 ఏళు గా నిర్విరామంగా నిబద్ధతతో నిజాయితీగా ఉద్యమిస్తున్న ఏకైక సంస్థ మాదిగల గుండెచప్పుడు మాదిగ దండోరా( లిఎంఆర్పిఎస్‌లి ) ఉద్యమమే అని అన్నారు. అకుంఠిత దీక్షతో ఎటువంటి స్వార్థం లేకుండా, స్వప్రయోజనాలను ఆశించకుండా ఈ ఉద్యమాన్ని నడిపిస్తున్న మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు నిష్కలంకమైన మనస్తత్వముగల ఉద్యమకారుడని కొనియాడారు. ఆయన జన్మ దినోత్సవం సందర్భముగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భోగి జేమ్స్ కేక్ కట్ చేసి కార్యకర్తలు కు నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రకాశం జిల్లా ఈదిమూడి గ్రామంలో 1994 జులై 7వ తేదీన పురుడు పోసుకున్న ఈ ఎమ్మార్పీఎస్ ఉద్యమము 30 ఏళ్లుగా ఎన్నో కుట్రలను కుతంత్రాలను అనిచివేతలను అధిగమించి వర్గీకరణను సాధించే తుది ఘట్టానికి చేరుకుందని మాదిగ ఉద్యోగుల సమాఖ్య పాలకొండ నియోజకవర్గం అధ్యక్షులు లోపింటి జడ్డియ్య అన్నారు. ఈ ఎమ్మార్పీఎస్ ఉద్యమము జాతి ప్రయోజనాలతో పాటు



సమాజంలో ఉన్న అన్ని జాతుల ప్రయోజనాలను, వికలాంగుల పెన్షన్ పెరుగుదల లోను ఆరోగ్యశ్రీ పథకం ఏర్పాటలోనూ కీలక భూమిక పోషించిందని వర్కింగ్ ప్రెసిడెంట్ కొరటాల రవి అన్నారు. మరొక సీనియర్ నాయకులు ఎందవ మరియా దాస్ ఉద్యమ చరిత్రలోనే కీలక ఘట్టాలను భవిష్యత్తు కార్యాచరణను వివరించారు. ఈ కార్యక్రమంలో టింగ సంజీవి భోగి విస్సు, పుట్ట భీమేశ్వరరావు, కొరటానా గోపి, ఎందవ సుధా, భోగి రాజు, తోట వినోద్, కర్రీ చిన్నారి, గిరిజాల చిన్న ఎందవ రాజేష్ భోగి వెంకట్ కర్రీ చిరంజీవి తగరపు చంటి, మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి



**కోటబొమ్మాళి/సంతబొమ్మాళి , జులై 7, మేజర్‌న్యూస్ :** పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లలకు ఏ పూట వండిన భోజనం ఆ పూటే పెట్టాలని, వేడినీరు ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి బొడ్డేపల్లి మీనాక్షి అన్నారు. స్థానిక కస్తూరిభాగాంధీ పాఠశాలలో విద్యార్థినులు అతీసారం బారిన పడ్డారని తెలుసుకున్న అమె ఆదివారం పాఠశాలను సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మరో వారం రోజులు పాఠశాలలో వైద్య శిభిరం నిర్వహించాలని, పిల్లలకు నాణ్యమైన భోజనం మాత్రమే పెట్టాలని, కాచిన నీరు త్రాగించాలని పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పాఠశాల పరిసర ప్రాంతాలలో పారిశుధ్యపనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. అలాగే కెజీబీవి అధికారి రోణంకి జయప్రకాష్ పాఠశాలను సందర్శించి విద్యార్ధుల పరిస్థితి, డయేరియా ఎంత మంది పిల్లలకు వచ్చింది, అసుపత్రిలో ఎంత పిల్లలకు చికిత్స అందించారు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్ధులు పూర్తిగా కోలుకొనేవరకు వారికి ప్రత్యేక భోజనం, వేడి నీళ్ళు అందించాలని ప్రిన్సిపాల్ కె. లక్ష్మిప్రసన్నకు సూచించారు. వాటర్ ట్యాంకును క్లోరినేషన్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఎస్. అప్పలరాజు, ఎల్‌వీ ప్రతాప్, కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్ మనీష, పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగన్నాథ స్వామివారిని శాసనసభ్యులు



**పాలకొండ, జులై 7, మేజర్‌న్యూస్ :** పట్టణంలో శ్రీ జగన్నాథ స్వామివారిని శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ దర్శించుకున్నారు. ఆయన కు వేదమంత్రాలతో పూజల ను ఆలయ అర్చకులు విశ్వనాద దాస్ నిర్వహించారు. అనంతరం జగన్నాథ స్వామి వారి చరిత్ర ను శాసనసభ్యులకు ఆలయ ప్రధాన అర్చకులు తెలియ జేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటం శాసనసభ్యులకు ఆలయ అర్చకులు మరియు ఈవో సర్వేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి పట్టణ అధ్యక్షులు గంటా సంతోష్,టిడిపి మండల అధ్యక్షులు గండి రామి నాయుడు మరియు ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడుగడుగునా గుంతలే..!

### -నిత్యం నరకమే- చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి శాఖ.-అచ్చన్న రామన్న చొరవ చూపాలి



**సంతబొమ్మాళి, జులై 7, మేజర్‌న్యూస్:** మండలం లో ఏ గ్రామీణ రహదారి చూసిన బురద గుంటలు, గోతులే దర్శనం ఇస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలనుండి మరమ్మత్తులకు నోచుకోని పలు రహదారులుపాదచారులకు సైతం దడ పుట్టిస్తూ దారుణంగా తయారయ్యాయి. నిత్యమూరద్దీగా ఉండే సంతబొమ్మాళి -కోటబొమ్మాళి, వడ్డితాండ్ర -టెక్కలి, బోరుభద్ర -మేఘవరం, ఉదయపురం,నౌపడ -వెంకటాపురం రహదారులు పూర్తిగా పాడ య్యాయి. కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి పాలేశ్వర స్వామి ఆలయం వరకు రహదారిలో అడుగు కో గొయ్యి దర్శనం ఇస్తుంది ఈ రహదారిలో బురద గుంటలను తప్పించ బోయి వాహన చోదకులు నిత్యము ప్రమాదాలకు గురవుతున్నారు. కోటబొమ్మాళి చెరువు వద్ద ఈ వర్షాలకు పెద్ద గుంటలు పడి చెరువు లను తల పిస్తున్నాయి. అలాగే చిన్న ఖానాల వద్ద,పెద్ద గోతులు ఏర్పడ్డాయి ఈ రహదారి వెంబడి మూల పేట పోర్టు కు భారీ వాహనాలు తో గ్రావెల్, ఇసుక, రాళ్లు తరలిస్తుండడం తో మరింత దారుణంగా తయారయ్యాయి. ఇక పోతే వడ్డితాండ్ర నుంచి రావివలస మీదుగా టెక్కలి వెళ్లే రహదారి గత కొన్నేళ్ళు గా మారామ్మత్ లు లేక పరమ అద్వానంగామారింది. అలాగే బోరుభద్ర నుంచి మేఘవరం, ఉదయపురం రోడ్లు బురద గుంటలను తలపిస్తున్నాయి. లక్ష్మి పురం జంక్షన్ నుంచి కాపు గోదాయవలస రోడ్డు నాలుగేళ్లు అయినా నేటికీ పూర్తి కాలేదు. నౌపడ -వెంకటాపురం రోడ్డు భావనపాడు అడ్డు రోడ్డు వరకు పూర్తిగా పాడయింది. రహదారి మధ్యలో పెద్ద పెద్ద గోతులు పడి వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు, ఈ రహదారి వెంబడి బెర్మలు సక్రమంగా లేక పోవడం తో వాహనచోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇవేకాకుండ ఏ గ్రామ రహదారులు చూసిన వాటి సొగసు చూడతరమా అన్న చందంగా ఉన్నాయి. గ్రామీణ రహదారులు ఇంత దుర్భరంగా ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప పట్టించు కొనే నాధుడే కరువయ్యారని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అతి దారుణంగా మారిన ఈరోడ్డు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, చొరవ చూపి మారామ్మతలు జరిపించాలని పలువురు ఆటో డ్రైవర్లు, వాహన చోదకులు స్థానికులు కోరుతున్నారు.

## కేజీబీవీ విద్యార్థినులను పరామర్శించిన డీఎంహెచ్‌వో డాక్టర్ మీనాక్షి

### విద్యార్థినిలు ఆరోగ్య పరిస్థితిపై ఆరా



**కోటబొమ్మాళి, జులై 7 మేజర్‌న్యూస్:** స్థానిక కస్తూరిభాగాంధీ పాఠశాలలో విద్యార్థినులు అతీసారం బారిన పడ్డారని తెలుసుకున్న జిల్లా వైద్యాధికారి బొడ్డేపల్లి మీనాక్షి ఆదివారం పాఠశాలను సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశు భ్రంగా ఉంచాలని, పిల్లలకు ఏ పూట వండిన భోజనం ఆ పూటే నాణ్యమైన భోజనం మాత్రమే పెట్టాలని, పిల్లలకు కాచిన నీరు త్రాగించాలని సూచించారు. అంతేకాకుండా మరో వారం రోజులు పాఠశాలలో వైద్య శిభిరం నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాల పరిసర ప్రాంతాలలో పారిశుద్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. అలాగే కెజీబీవి అధికారి రోణంకి జయప్రకాష్ పాఠశాలను సందర్శించి విద్యార్ధుల పరిస్థితి, డయేరియా ఎంత మంది పిల్లలకు వచ్చింది, అసుపత్రిలో ఎంత పిల్లలకు చికిత్స అందించారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్ధులు పూర్తిగా కోలుకొనేవరకు వారికి ప్రత్యేక భోజనం, వేడి నీళ్ళు అందించాలని ప్రిన్సిపాల్ కె. లక్ష్మిప్రసన్నకు సూచించారు. వాటర్ ట్యాంకును క్లోరినేషన్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఎస్. అప్పలరాజు, ఎల్‌వీ ప్రతాప్, కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్ మనీష, పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి ఉచిత ఇసుక పంపిణి

### సారవకోట టీడీపీ మండల అధ్యక్షులు కత్తిరి



**సారవకోట,జులై 7 మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం లో వైసీపీ ప్రభుత్వంలో ఇసుక ప్రజలకు గగనమైతే. కూటమి ప్రభుత్వం వచ్చేక ఉచితంగా ఇసుక ఇస్తామన్నా హామీలో భాగంగా రేపటినుండి ఉచితంగా ఇసుక అందించడం పేదలకు, భవన నిర్మాణ కార్మికులకు మరియు అనుబంధ రంగాలకు ఊరటనిస్తుందని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ అన్నారు ఆదివారం తన ఇంటివద్ద ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రకటించిన నూతన ఇసుక సరఫరా విధానం వలన పేదలకు భవన నిర్మాణరంగ కార్మికులకు చెప్పలేనంత మేలు జరుగుతుందని తెలిపారు. భవన నిర్మాణరంగంపై ఆధారపడిన కట్టుపని మేస్త్రిలు,రాడ్డుబెండింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్, ఫ్లెమింగ్ పనులుపై ఆధారపడిన 60 లక్షలు మందికి ఉపయోగమని వెల్లడించారు తద్వారా భవన నిర్మాణ రంగా కార్మికుల జీవన విధానాన్ని మెరుగుపడుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పాలకులు ఇసుక సరఫరాతో కోట్లు దోచుకున్నారని, ఆరోపించారు. ఇసుకను ప్రత్యేకించి లారీల ద్వారా తరలించి ఇతర రాష్ట్రాల్లో సైతం అమ్మి సొమ్ము చేసుకున్నారని వెల్లడించారు. వైసిపి ప్రభుత్వం టక్టర్ ట్రక్ ఇసుక రూ. 5000,లారీ ద్వారా ఇసుకను పదివేల వరకు అమ్ముకున్నారని దుయ్యబట్టారు. రేపటి నుండి ఉచిత ఇసుక విధానంతో పేదలు, కార్మికులకు మేలు జరుగుతుందన్నరు. అక్రమ ఇసుక రవాణా మరియు వ్యాపారన్ని సీఎం చంద్రబాబు చరమగీతం పాడారని తెలిపారు. కేవలం ముఠాకూ ట్రాక్టర్ లేదా లారికి ఇసుక కొనుగోలుదారుడు భరిస్తే ఇంటికి నేరుగా ఇసుకను చేరవేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. సీఎం చంద్రబాబు పేదల సంక్షేమం కోసం పనిచేయడానికి ఇసుక విధానం ఒక ఉదాహరణగా చెప్పారు. ఉచిత ఇసుక విధానం వల్ల ఇల్లు నిర్మించుకునే పేదలు భవన నిర్మాణరంగ కార్మికులు సంతోషంగా ఉన్నారని మరియు భవన నిర్మాణ రంగం మరింత పుంజుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

## అమరావతికి రూ.10 వేలు విరాళం



**మెలియాపుట్టి, జులై 7, మేజర్‌న్యూస్:** అమరావతి అభివృద్ధికి తనవంతు సహాయంగా మెలియాపుట్టి మండలం పట్టుపురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత, ఎంపీటీసీ ప్రతినిధి నంబాల వెంకటరావు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు రూ. 10000 వేలు విరాళాన్ని ఆదివారం ఇచ్చారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పిలుపుమేరకు అమరావతి రాష్ట్ర రాజధాని అభివృద్ధి కోసం విరాళం ఇవ్వడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ అమరావతి నిర్మాణానికి విరివిగా విరాళాలు ఇవ్వాలని కోరారు.

## ఘనంగా ప్రారంభమైన జగన్నాధ రథయాత్ర ఉత్సవాలు



**కోటబొమ్మాళి, జులై 7, మేజర్‌న్యూస్:** మండలంలో గల హరిశ్చంద్రపురం గ్రామంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు వేదపండితులు, ఆలయపురోహితులు అరవెల్లి విశ్వనాధశర్మ ఆద్వర్యంలో ఘనంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ రధాయత్ర గ్రామంలో అన్ని విధుల్లో భక్తులకు స్వామి వారు దర్శినమించారు. అలాగే ఈ రథయాత్రలో గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రథయాత్ర ఉత్సవాలు ఆదివారం నుంచి ఐదురోజులు పాటు నిర్వహించటం జరుగుతుందని మండల ప్రజలు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటి సభ్యులు పూజారి సత్యన్నారాయణతో పాటు పలువురు తెలిపారు.

## ఘనంగా జగన్నాధ రథయాత్ర ఉత్సవాలు ప్రారంభం



**సంతబొమ్మాళి, జులై 7, మేజర్‌న్యూస్:** మండలంలోగాల కోటపాడు కొత్తూరు, వడ్డితాండ్ర, నౌపడ లో రథయాత్ర ఉత్సవాలు వేదపండితులు, ఆలయ పురోహితులు ఆద్వర్యంలో ఘనంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ రధాయత్ర గ్రామంలో అన్ని విధుల్లో భక్తులకు స్వామి వారు దర్శినమించారు. అలాగే ఈ రథయాత్రలో గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రథయాత్ర ఉత్సవాలు ఆదివారం నుంచి నిర్వహించటం జరుగుతుందని మండల ప్రజలు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. నౌపడ శ్రీ లక్ష్మీ నారాయణ మఠం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అర్చకులు నగేష్ శర్మ జగన్నాథ స్వామి నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎల్ కోటలో సుఫద తరగతులు



లక్కవరపుకోట, జూలై 7, మేజర్‌న్యూస్:మండల కేంద్రం లోని శివాలయ ప్రక్కనే గల సుఫద ఆశ్రమం లో ఆదివారం సుఫద ఆశ్రమ నిర్వాహకులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యం లో విద్యార్థులకు జ్ఞాన తరగతులు నిర్వహించారు ఈ తరగతులలో విద్యార్థులకు తెలుగు పద్యాలూ శ్లోకాల ను ఎలా చదవాలో తెలియజేయడము తో పాటు పలు నైతిక ధార్మిక విషయాలను పలు కథలను ఉదహరిస్తూ తెలిపినట్లు శ్రీహరి శర్మ తెలిపారు ప్రతీ అధివారము ఈ ఉచిత తరగతులు నిర్వహిస్తున్నామని విద్యార్థులలో ఇప్పటి నుంచే ధర్మబద్ధంగా ఎలా జీవించాలో నేర్పిస్తే పెద్దయ్యాక వారు ఆలా జీవించడము తో పాటు మరికొంత మందికి ఆదర్శంగా నిలుస్తారనే తపనతో సుఫద ఆశ్రమం ద్వారా ఓ చిరు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు ఈ తరగతుల ద్వారా క్రమ శిక్షణ పెద్దల పట్ల గౌరవం విద్యను ఏకాగ్రతతో ఎలా అభ్యసించాలి జీవితం లో ఎటువంటి పరిస్థితులలో ఎలా ఉండాలో వంటి వి నేర్పించడము జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నరసాపురంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



రామభద్రపురం, జూలై 7, మేజర్‌న్యూస్: మండల పరిధిలో నర్సాపురం గ్రామంలో ఆదివారం పెద్ద ఎత్తున పరిశుద్ధ కార్యక్రమం నిర్వహించారు సర్పంచ్ కోట వెంకటరమణ ఆధ్వర్యంలో వీధి కాలువలను శుభ్రం చేసి దోమ నివారణకు పెద్ద ఎత్తున స్ప్రింగ్ నిర్వహించారు అలాగే బోరు బావుల్లో కూడా క్లోరినేషన్ నిర్వహించారు ఈ సీజన్లో వ్యాధులు నివారించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఇంటి పరిసర ప్రాంతంలో నీరు నిల్వ ఉండకుండా ప్రజలు జాగ్రత్త తీసుకోవాలని సర్పంచ్ కోట వెంకటరమణ ప్రజలకు సూచించారు.

# బాడంగి గ్రంథాలయంలో చదవడం నాకిష్టం



బాడంగి, జూలై 7, మేజర్‌న్యూస్: బాడంగి గ్రంథాలయంలో చదవడం నాకిష్టం కార్యక్రమం ను ప్రతీ ఆదివారం బాడంగి గ్రంథాలయంలో గ్రంథలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులకు నిర్వహిస్తున్నారు దానిలో భాగంగా ఈ ఆదివారం కూడా గ్రంథాలయ అధికారి దుర్గా ప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులకునీతి కథలు చదివించడం అదే విధంగా కంప్యూటర్ బేసిక్స్ నేర్పించడం చేసారు ఇప్పుడు నేర్చుకున్న ఈ విజ్ఞానము భవిష్యత్తులో మీకు బంగారు భవిష్యత్తునిస్తుందని ఆయన విద్యార్థులకు తెలియపరిచారు తల్లిదండ్రులు తప్పనిసరిగా మీ పిల్లలను గ్రంథాలయాలకు పంపించాలని ఆయన కోరారు.

# స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం



తెర్లాం, జూలై 7, మేజర్‌న్యూస్: స్థానిక గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠకులకు పిల్లలకు చదవడం మాకిష్టం కార్యక్రమం పై అవగాహన ఏర్పాటు చేశారు. పుస్తక పఠనం ద్వారా లోకజ్ఞానం విజ్ఞానం పెరుగుతుందని అందుకు గ్రంథాలయం పై ఆసక్తి చూపి పాఠకలు పుస్తక పఠనం చేయాలని సూచించారు .తీరిక సమయాలలో గ్రంథాలయానికి వచ్చి పురాణ ఇతిహాస కథలు హాస్య కథలు చదివి మానసిక ఉల్లాసం కోసం గ్రంథాలయానికి రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆదివారం ఉద్యోగులు నిరుద్యోగులు అందరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పాఠకులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు ఏళ్ల తర్వాత పేదవాడి కల నిజం అవుతుంది

## తెదేపా జిల్లా అధ్యక్షుడు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ



పాతపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్: పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలంలో ఒక ప్రయివేట్ కార్యక్రమానికి హాజరైన తెదేపా జిల్లా అధ్యక్షులు పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి మీడియా తో మాట్లాడుతూ పేద ప్రజలకు ఇసుక అందుబాటులో లేక గత ఐదేళ్ళగా పేదవాడు గూడు కూడా కట్టుకోలేని పరిస్థితి నెలకొందన్నారు.ఈరోజు తెలుగుదేశం పార్టీ తీసుకొన్న నిర్ణయం రాష్ట్రములో ప్రతి ఒక్క కార్మిక కర్షక వ్యవస్థ లాభసాటీలో ముందుకు పోతుంది. గత ఐదేళ్ళుగా వైకాపా ప్రభుత్వం ఇసుక ద్వారా అక్రమ ధనం సంపాదించి ఆర్థికంగా వైకాపా నాయకులు స్థిరపడ్డారు తప్పితే పేద ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచలేకపోయారు, ఈరోజు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది కావున ఇకపై చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపట్టబోయే ప్రతి కార్యక్రమం పేదప్రజలకి ఆనందాన్ని సంతోషాన్నిఇచ్చేదిగా ఉంటుందని కలమట వెంకటరమణ అన్నారు ఆయనతో పాటు పాతపట్నం నియోజకవర్గనికి చెందిన పలువురు తెదేపా నాయకులు జనసేన నాయకులు ఉన్నారు.

# ఆలయ అభివృద్ధికి 20000 రూపాయలు



కోటబొమ్మాళి, జులై 7, మేజర్‌న్యూస్: పాకివలస గ్రామంలో వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గాదేవి అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు బరంపూర్ (ఒడిస్సా )పట్టణానికి చెందిన సుభాష్ (లేట్ పూర్ణచంద్ర షాహు గారి కుమారుడు) రూ. 20,000/-లు విరాళం గా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనకి, వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళ్ల ఉండాలని మన:స్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆలయ ధర్మకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# కాలం రాజుపేటలో జ్వరాల తాకిడి

## ఇంటికి ఇద్దరు చెప్పిన జ్వరాలు - వైరల్ కాదు డెంగ్యూ అంటున్న ప్రజలు - ప్రైవేటు ఆసుపత్రుల పాలవుతున్న బాధితులు - గుండెపోటుతో మరణించిన ఓ వివాహిత



తెర్లాం, జూలై 7, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కాలం రాజుపేట గ్రామంలో గత రెండు వారాల నుంచి వైరల్ జ్వరాలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇంటికి ఇద్దరునుంచి ముగ్గురు వరకు జ్వరాలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రి పాలవుతున్నారు. పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ బి వెంకటేష్ డాక్టర్ శ్రీనివాసరావు డాక్టర్ మనోజ్ఞ వైద్య సిబ్బందితో గత పది రోజుల నుంచి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వరాలు నిరోధకు అనేక రకాలుగా చర్యలు చేపడుతూనే ఉన్నారు. అయినప్పటికీ గ్రామానికి చెందిన ఓ వివాహిత జ్వరంతో బాధపడుతూ గుండెపోటుతో మరణించినట్టు ప్రైవేటు ఆసుపత్రి వర్గాల ద్వారా తెలియ వచ్చింది. గ్రామ సర్పంచ్ ఆర్ .రమణమూర్తి నేతృత్వంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి బోరుబావులు మంచినీటి బావులు బ్లీచింగ్ పౌడర్ వేసి క్లోరినేషన్ జరిపించారు .పంచాయతీ కార్యదర్శి మధు పక్కా కాలువల్లో పేర్కొన్న చెత్తాచెదారం తొలగింపు చర్యలు చేపడుతున్న ఇంకా జ్వరాలు తీవ్రత తగ్గడం లేదని బాధితులు వాపోతున్నారు.. కొంతమంది జ్వర పీడితులు ప్రైవేటు వైద్య ల సహాయ సహకారాలు తీసుకుంటూ జ్వరాలను మరింత తీవ్రతరాన్ని తీసుకువస్తున్నారు. ప్రభుత్వ వైద్యాధికారులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మందులు పనిచేయవని ప్రైవేట్ ఆసుపత్రిలో శరణ్యమని మరి కొంతమంది భావించి ప్రైవేట్ ఆస్పత్రి పాలు కావడం శోచనీయమని అటు కొంతమంది అధికార వర్గాలు భావిస్తున్నారు.. కొంతమందికి డెంగ్యూ లక్షణాలు కనిపించి వారికి బ్లడ్ డొనేషన్ చేయించుకొని వైద్య సహాయం పొందుతున్న బాధితులు చాలామంది ఉన్నారని గ్రామస్తులు తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వైద్య బృందం ఎన్ని సపరి చర్యలు చేస్తున్నప్పటికీ జ్వరాల తీవ్రతను నిరోధించలేకపోతున్నారని వారు వాపోతున్నారు.

**పెరుమాలి పీహెచ్సీ వైద్యాధికారి వివరణ**

గ్రామంలో జ్వరాల తీవ్రత ఉండడం వాస్తవమే కానీ అందుకు తగిన వైద్య సహాయాన్ని అందిస్తూ జ్వరాల తీవ్రతను నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నామని పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి బి వెంకటేష్ తెలిపారు. ముఖ్యంగా తాగునీరు వలన జ్వరాలు తీవ్రత పెరుగుతుందని దానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ వారి ఆధ్వర్యంలో బోరు బావుల్లో తాగునీటి భవన్లో మంచినీటి శుద్ధి కార్యక్రమాల్లో చేపట్టా మని ఆయన వివరించారు.. గ్రామానికి చెందిన ఓ వివాహిత మృతి చెందడం జ్వరం వలన కాదని గుండుపోటుతో మృతి చెందిందని రాజాం ప్రైవేట్ ఆసుపత్రి వైద్యాధికారి ధ్రువీకరించినట్లు ఆయన వెల్లడించారు.

# 108 అంబులెన్స్ సిబ్బంది నిర్వాకం



బాడంగి,జూలై 7, మేజర్‌న్యూస్:మండలంలోనిఎరుకుల పాకలు గ్రామానికి చెందిన రొంగళి దీపిక శనివారం రాత్రి కడుపునొప్పి తాల లేక బాడంగి సి హెచ్ సి నందు జాయిన్ అయ్యారు డాక్టర్లు వైద్యం అందిస్తుండగాపరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు అంబులెన్స్‌తో విజయనగరం రిఫర్ చేశారు ఆమెను విజయనగరం తీసుకుని వెళ్లే సందర్భంలో ఎరుకుల పాకలు గ్రామం వద్ద అంబులెన్స్ ఆగిందని పేషెంట్ కి సంబంధించిన తల్లిదండ్రులతో పాటు పేషెంట్ కి సహాయం నిమిత్తం వేరొక మహిళ బంధువు కూడా అంబులెన్స్ లో కూర్చుందని అంబులెన్స్ సిబ్బంది పేసెంటు బంధువు అంబులెన్స్ నుండి దిగిపోవాలని లేనియెడల పేషెంట్ చనిపోయిన మాకేమీ పర్వాలేదని చెప్పి 108 వాహనాన్ని ముందుకి వెళ్లకుండా రోడ్డు పక్కన నిలిపివేసి అక్కడ ఉన్న వారితో వాగ్వాదానికి దిగారని గజరాయనవలస ఎంపీటీసీ టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు అన్నారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూఒకపక్క పేషెంట్ గ్యాస్టిక్ నొప్పితో అల్లాడిపోతుంటే ఏడుస్తూ ఉంటే అంబులెన్స్ సిబ్బంది అవహేళనగా ఈ పాపకి ఏ నొప్పి లేదు ఊరకనే నటిస్తుంది అని మాట్లాడటం విడ్డూరంగా ఉందని అంతటితో ఆగకుండా అక్కడ ఉన్న వారితో గొడవపడి మాది రామభద్రపుర మే మా చొక్కాపు వీధికి రండి అప్పుడు మీ సంగతి చూస్తాను అని మేము ఎరుకుల వాళ్లమని మమ్మల్ని చిన్నచూపు చూసి మమ్మల్ని బెదిరించడం జరిగిందని ఆయన అన్నారు అంటే మా ఎరుకుల వాళ్ళవి ప్రాణాలు కావా? ఒక పేషెంట్ తో ఇంత నిర్వాహకంగా వ్యవహరించమని అంబులెన్స్ సిబ్బందికి ఎవరు చెప్పారని ఆయన ప్రశ్నించారు వీరిపై వైద్య సిబ్బంది మరియు పై అధికారులు కలసి చర్య తీసుకుని విధుల నుంచి తప్పించకపోతే రోగుల ప్రాణాలకే ప్రమాదం కాబట్టి ఈ విషయంపై జిల్లా డిఎంహెచ్ఓ కు మరియు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడమే కాకుండా బాడంగి సి హెచ్ సి నందు పేషెంట్ బంధువులతో కలిసి ధర్నా చేయుటకు కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన విలేకరులకు తెలిపారు ఇదే విషయాన్ని ఆస్పత్రి ఇన్చార్జి డాక్టర్ నాగేశ్వరరావును సూర్య ప్రతినిధి వివరణ కోరగా నా దృష్టికి ఆ విషయం వచ్చిందని వివాదం జరిగిన ప్రదేశంలో నేను లేనప్పటికీ అక్కడ ఏం జరిగిందో నేను చూడలేదు కానీ ఇటువంటి విషయాలు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని పేషెంట్ దీపికను తీసుకుని వెళ్లిన 108 సిబ్బందిని మందలించడం జరిగిందని రోగులను వారి బంధువులను గౌరవించవలసిన బాధ్యత మనందరిపై ఉందని హుందాగా నడుచుకోవాలని వారికి హితబోధ చేసినట్లు డాక్టర్ వివరణ ఇచ్చారు.

# ఉత్తమ వైద్య సేవలకు ఘన సత్కారం

## హృద్రోగ వైద్య నిపుణులు సూర్య ప్రకాశరావు కు ఘన సన్మానం



బొబ్బిలి, జూలై 7, మేజర్‌న్యూస్: హైదరాబాద్ కేర్ హాస్పిటల్ లో హృద్రోగ నిపుణులుగా పనిచేస్తూ మాతృ భూమిపై, ఇక్కడ ప్రజలపై మమకారం తో బొబ్బిలి , పార్వతీపురం పట్టణ పరిసర ప్రాంత ప్రజలు గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందిస్తున్న గుల్ల సూర్య ప్రకాశరావు ను ఘనంగా సన్మానించారు.ఈ మేరకు ఆదివారం స్థానిక చైతన్య వ్యాధి నిర్ధారణ కేంద్రం లో ఉత్తమవైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ హృద్రోగ వైద్య నిపుణులు డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ కు రోటరీ డిస్ట్రిక్ట్ చైర్ జె సి రాజు ఆధ్వర్యంలో రోటరీ ప్రతినిధులు క్లబ్ ప్రెసిడెంట్ సింధ్రీ శ్రీనివాసన్, ఎకనామిక్ మరియు కమ్యూనిటీ చైర్ శ్రీ హరి లు ఆయనను ఘనంగా సత్కరించారు. స్థానిక చైతన్య వ్యాధి నిర్ధారణ కేంద్రంలో డాక్టర్ సూర్య ప్రకాష్ ను సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ హైదరాబాద్ కేర్ హాస్పిటల్ లో గుండె సంబంధిత వ్యాధి గ్రస్తులకు చికిత్స అందిస్తూ క్షణం కూడా తీరిక లేని పరిస్థితుల్లో తను సొంత జిల్లా ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న మహోన్నత మైన ఆశయంతో గత 10 సంవత్సరాలుగా బొబ్బిలి కేంద్రంగా చేసుకునిడాక్టర్ సూర్య ప్రకాష్ సామాన్య ప్రజానీకానికి ఉత్తమమైన వైద్య సేవలు అందించటం గొప్ప విషయమని అన్నారు.ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశం తోనే నా మిత్రుడు డాక్టర్ కే వి అప్పారావు సహకారం తో ఈ నిర్ణయం తీసుకొని నెలలో రెండు రోజులు గుండె సంబంధిత వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. మరిన్ని వైద్యసేవలను ప్రజలకు అందుబాటు లోకి తెచ్చి ఈ ప్రాంత ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు కె నాగ రాజు, కనిమెరకల రామ కృష్ణ, జి. శంకర రావు సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణకు కృషి




అరకులోయ, జూలై 7, మేజర్‌న్యూస్: మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి ఎం. శ్యాంప్రసాద్ తెలిపారు. మండలంలోని పద్మాపురం ఉషోదయ ప్రైవేటు రిసార్ట్స్ లో మానవ హక్కుల కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఆదివారం జరిగింది. హ్యూమన్ రైట్స్ డిఫెండర్స్ ఎల్బీ.కళావతి, వి. ద్రౌపది ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి ఎం.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ అందరి సహకారంతో మానవ హక్కుల సంరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. మానవ హక్కులను పరిరక్షించడంతోపాటు హక్కుల ఉల్లంఘనతో బాధితులైన వారికి న్యాయం చేకూర్చేందుకుగాను 1999వ సంవత్సరం జూలై నెలలో మానవ హక్కుల కౌన్సిల్ ఆవిర్భవించిందని ఆయన తెలిపారు. ఆనాటి నుంచి అన్ని వర్గాల వారి సహాయ సహకారాలతో మానవ హక్కులు ఉల్లంఘన కాకుండా చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు. మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే సహించేది లేదని, హక్కులను ఉల్లంఘించేవారు ఎంతటివారైనను చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాక తప్పదని ఆయన హెచ్చరించారు. మానవహక్కుల కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ రజతోత్సవాన్ని పురస్కరించుకొని మానవ హక్కుల పరిరక్షణలో ఎన్జీవోల పాత్ర అనే అంశంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లా కాలేజీ, ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థుల నుంచి వ్యాసరచనలను ఆహ్వానిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈనెల 14వ తేదీన నిర్వహించే ఈ కార్యక్రమంలో ఉత్తమమైన వ్యాసరచనలకు ప్రముఖుల సమక్షంలో విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాద్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేస్తామని ఎం. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. హ్యూమన్ రైట్స్ డిపెండర్స్ వి.ద్రౌపది మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ పై కొంతమందికి అవగాహన లేదన్నారు. ఈ మేరకు మానవ హక్కుల కౌన్సిల్ ద్వారా మానవ హక్కుల సంరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె చెప్పారు. అనంతరం రాష్ట్ర మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి ఎం.శ్యాంప్రసాద్ కు హ్యూమన్ రైట్స్ డిఫెండర్స్ పుష్పగుచ్చాలు అందజేసి దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ డిపెండర్స్ వి.ద్రౌపది, ఎల్బీ.కళావతి, పంచాడి.రాజేష్, ఎస్. దీనరాణి, కె.నిర్మల, సిహెచ్.లక్ష్మి, ఎస్.సౌజన్య, ఎస్.లక్ష్మి, కె.పైడిరాజురెడ్డి, సాగర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ గిరిజన నాయకుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైబవోపేతంగా జగన్నాధుని రధయాత్ర



మక్కువ, జూలై 7, మేజర్‌న్యూస్: వాడ వాడలా సుభద్ర, బలభద్రపాత్రుని జగన్నాధుని రదాయాత్ర అత్యంత వైభవోపేతంగా పురప్రజలు భక్తిశ్రద్దలతో ఆదివారం జరుపుకున్నారు. ఏటా ఆషాడమాసంలో జరుపుకునే ఈ జగన్నాదుని రథయాత్ర ఎంతో ప్రాచుర్యం కలది. ఇదిలా ఉండగా పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలోని శీబిల్లి పెద్దవలస గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ పూడి రమణమ్మ ఆధ్వర్యంలో శంబర పోలమాంబ ఆలయ కార్యనిర్వాహానాధికారి వివి సూర్యనారాయణ అధ్యక్షతన శ్రీ స్వామివారి రథమును ప్రత్యేక పుష్పాలంకరణతో అలంకరించి బాజా భజన్త్రీలతో, మంగళ వాయిద్యాలు నడుమ, వేదమంత్రాలుతో వివిధ రకాల కోలాటం బృందాలతో జై జై ధ్వనాలు పలుకుతూ పురప్రజలు ఊరేగింపుగా గుడిసా మండపమునకు తోడ్కొని వెళ్ళితిరి. మక్కువ యస్సై పి నరసింహామూర్తి సిబ్బందితో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులందరూ శ్రీ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములను స్వీకరించితిరి. ఈ కార్యక్రమంనకు మాజీ సర్పంచ్లు తీళ్ళ కిరణ్ కుమార్, పూడి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, ఆలయ రీవున్నాయులు యామల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలి తాలూకా ఎపిజిఇఎ అధ్యక్షులు గా వైద్యులు శశిభూషణరావు ఎన్నిక



బొబ్బిలి, జూలై 7, మేజర్‌న్యూస్: బొబ్బిలి ఎపిజిఇఎ తాలూకా శాఖ నూతన అధ్యక్షులు ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన ఎన్నికల లో తాలూకా ఇన్చార్జ్ మరియు విజయనగరం అర్బన్ అధ్యక్షులు చింతల వెంకట సతీష్ ఎన్నికల అధికారిగా, గజపతినగరం తాలూకా అధ్యక్షులు సుధాకర్ పట్నాయక్ ఎన్నికల పరిశీలకుగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యదర్శి బి.మేరీ జాయ్, కార్యదర్శిగా బి.అరుణ భారతి, సహధ్యక్షులు ఇ వి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉడుమల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగాజి. సుజాత, జి. నాగరత్నం, సి హెచ్ పైడితల్లి, అల్లు ప్రభాకర్, కె. రామ దీపిక సంయుక్త కార్యదర్శులు నల్లి శ్రీనివాసరావు, ఎం. చంద్రశేఖర్, గర్భాపు సురేష్, ఎం. కిరణ్ కుమార్ ఎన్నికైయ్యారు. అధ్యక్షులు శశిభూషణరావు తూ ఉద్యోగుల సమస్యల పరిస్కారానికి కృషిచేస్తానని తాలూకాలో గల ఉద్యోగులు తమయొక్క వ్యక్తిగత, శాఖా పరమైన సమస్యలు తీసుకువస్తే జిల్లా రాష్ట్ర స్థాయిలో పరిస్కారానికి కృషిచేస్తానన్నారు.

# మహేంద్ర జూనియర్ కళాశాలలో అర్‌ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం



పాతపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్: పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో మహేంద్ర జూనియర్ కళాశాల నందు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసిన పాతపట్నం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు అనంతరం కళాశాల ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

# ఈనెల 14 వరకు పశుగ్రాస వారోత్సవాలు

**- పాడి రైతులు సద్వినియోగం చేసుకోండి**
**-ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు లోకనాథం**



కోటబొమ్మాళి, జులై 7, మేజర్‌న్యూస్: ఈ నెల 14వ తేదీ వరకు నిర్వహించే పశుగ్రాస వారోత్సవాలలో భాగంగా కోటబొమ్మాళి మండలం రేగులపాడులో రైతులకు పశుగ్రాసం పెంపకం పట్ల అవగాహన కార్యక్రమాన్ని ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాథం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుగ్రాసాల పెంపకం మరియు పశు గ్రాసాల పెంపకం ద్వారా దాన ఖర్చు తగ్గించడం తద్వారా పాడి పరిశ్రమ లాభసాటిగా ఉండేటట్లు రైతుల్లో అవగాహన పెంపొందించారు. అలాగే ఈ వారం రోజులు పాటు గ్రామాలలో తిరిగి పాడి రైతుల్లో పశుగ్రాసం పెంపకం పట్ల ఆసక్తి కనబరిచేటట్లు చేయడమే ఉద్దేశం అని చెప్పారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు జరిగేటప్పుడు పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని లబ్ధి పొందాలని ఆయన కోరారు.

# అమ్మవారి మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే టీడీపీ నాయకులు



శ్రీకాకుళం, జూలై 07, మేజర్‌న్యూస్: కొత్తపేటలో ముగ్రాటలతో భారీ ఊరేగింపు శాసన సభ్యునిగా గొండు శంకర్ భారీ మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో టీడీపీ నాయకులతో కలసి గొండు శంకర్ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. నగరంలోని కొత్తపేట గ్రామదేవతను దర్శించుకునేందుకు ఆదివారం విచ్చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్, స్వాతి శంకర్లకు స్థానిక టీడీపీ నాయకులు గంగు పెద్ద రమణ, గంగురాజు, శిమ్మ నరసింహామూర్తి ఆధ్వర్యంలో శ్రేణులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పురవీధుల్లో స్థానిక మహిళలతో కలసి ముగ్రా టలతో భారీ ఊరేగింపు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని చల్లదనం చేసి ఎమ్మెల్యే దంపతులు. టీడీపీ నాయకులు మొక్కులు చెల్లించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంగు గోపాల్, గుత్తు చిన్నరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జులై 7 నుంచి పసుగ్రాస వారోత్సవాలు వెటర్నరీ డాక్టర్ గాయత్రీ



లక్కవరపుకోట, జూలై 07, మేజర్‌న్యూస్: మండలంలో జూలై 7 తేదీ నుండి జూలై 14 వ తేదీ వరకు. వారం రోజులు పాటు పశుగ్రాస వారోత్సవాలను ప్రతీ రైతు సేవా కేంద్రంలో నిర్వహించడము జారుతుంది అని ఎల్ కోట వెటర్నరీ డాకర్ కె గాయత్రి తెలిపారుఈ వారోత్సవాలలో భాగంగా పాడి రైతులకు పశుగ్రాసాన్ని పెంచుకోవడం వలన వారికి చేకూరే లబ్ధి కోసం తెలియచేయబడును అని ఆమె అన్నారు అదేవిదంగా పాసు గ్రాస విత్తనాల పంపిణీ నిమిత్తం పాడి రైతులకు ప్రభుత్వం 75% సబ్సిడీ మీద లక్కవరపుకోట మండలానికి 200కిట్లు ం 1000 (1 టన్ను) కేజీల%రి జూనా 24 వీఫ్ జొన్న రకం గడ్డి విత్తనాలు సరఫరా చేసింది అని ఒక్కొక్క కిట్ 5 కేజీలు కాగా దాని పూర్తి ఖరీదు 460/-..సబ్సిడీ 345/- (75%) పోనూ రైతు కట్టవలసిన సొమ్ము 115/ మాత్రమే అన్నారు పశుగ్రాస విత్తనాలు మండలం లోని ప్రతీ రైతు సేవా కేంద్రం లోనూ అందుబాటులో ఉన్నాయి అని . కావాల్సిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలలో ని పశు సంవర్ధక శాఖ సహాయకులను సంప్రదించ వలసిందిగా ఆమె తెలియ జేశారు.

## డిస్ట్రిక్ట్ చాంపియన్‌గా శ్రావ్య శ్రీ భీమరసెట్టి



నర్సీపట్నం అర్బన్, జూలై 7, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయి శక్తి టెక్నో స్కూల్, అనకాపల్లి లో జిల్లా స్థాయి చదరంగం పోటీలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇందులో జిల్లా నలుమూలల నుండి 60 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు అని అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర రావు తెలిపారు. అండర్ 19 విభాగంలో విన్నర్‌గా ఎస్. రాయవరం కు చెందిన శ్రావ్య శ్రీ, రన్నర్‌గా అచ్యుతాపురంకు చెందిన మిద్దె ధనుష్, మూడు, నాలుగు స్థానాల్లో అనకాపల్లి కి చెందిన గంధవరపు కార్తీక్, ఎం. గోపాల కృష్ణ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో కందుల జయలక్ష్మి మొదటి, జి. వైష్ణవి ద్వితీయ, బి సహస్ర తృతీయ, గీతాంజలి నాల్గవ స్థానాల్లో ఎంపికయ్యారు. అండర్ 7 విభాగంలో కె. మోహిత్, రిషిత్, హితిక, ప్రియాన్షి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరికి సాయి శక్తి టెక్నో స్కూల్ కరెస్పాండెంట్ అన్నం రాజశేఖర్, శ్రీదివ్య రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విజేతలకు 5 వేల నగదు ప్రోత్సాహకం అంద చేసారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు మాసిన వేంకటేశ్వర రావు, సీనియర్ చెస్ కోచ్ లు రామకృష్ణ (ఫిడే ఇన్స్ట్రక్టర్) మల్లికార్జున, ఆర్బిటర్ సుధీర్ కుమార్, యుగంధర్ తదితరులు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## రాజకీయాలకు అతీతంగా ఉపాధి, ఉద్యోగ కల్పన లక్ష్యంగా సేవలు అందిస్తా

### కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జగతా శ్రీనివాస్



చోడవరం, జులై 7, మేజర్‌న్యూస్: రాజకీయాలకు అతీతంగా యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పన లక్ష్యంగా సేవలు అందిస్తానని కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జగతా శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ప్రేమ సమాజం ఆవరణలో ఆదివారం "విజయవాడలో కాపు విద్యా భవన్" ప్రారంభోత్సవ పోస్టర్ను అనకాపల్లి కాపునాడు జిల్లా అధ్యక్షులు వెలుగుల అర్జునరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్. కె చోడవరం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. విజయవాడలో కాపు విద్య భవన్ సేవలను కాపు, తెలగ, బలిజ, ఒంటరి తదితర వాళ్లకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చోడవరంలో కాపు భవన్ కు స్థల సేకరణ జరిపితే, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తనతో పాటు దాతలు సహకారంతో ఏడాది కాలంలో భవనం పూర్తి అయ్యేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సకురు కోటేశ్వరరావు, ఆకుల రమేష్, పుల్లేటి సతీష్ , కొసర తాతారావు, గోపి మంతెన సూర్య , శ్రీకృష్ణదేవరాయ తూర్పు కాపు యువజన సంక్షేమ సేవా సంఘం, కె. ఆర్. చోడవరం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న వివేకానంద వృద్ధాశ్రమంలో ఆశ్రమ వాసులు



విశాఖపట్నం, జులై 7, మేజర్‌న్యూస్: ఆశ్రమ వాసులను నెలకు ఒకసారి దేవాలయానికి గాని, బీచ్ కి గాని, సినిమాలకు గాని ఏదో ఒక చోటికి ప్రతి నెల వృద్ధులను ఆనంద పరచడానికి, తీసుకువెళ్లడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు ఆదివారం ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని, కొంతసేపు అమ్మవారి గుడి దగ్గర గడిపి, తిరిగి వివేకానంద సంస్థకి చేరుకోవడం జరిగిందని సంస్థ అధ్యక్షులు అప్పారావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఆశ్రమ వాసులతో పాటు సంస్థ సభ్యులు దానయ్య పాల్గొన్నారు.

## నేడు వైఎస్ఆర్ జయంతి వేడుకలు

### -ఎంపీపీ ఉరిటి రామారావు వెల్లడి

### -నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలి



గరుగుబిల్లి, జూలై 7, మేజర్‌న్యూస్: దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఖడ్గవలస జంక్షన్ లో నిర్వహించనున్నామని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరి యు ఎంపీపీ ఉరిటి రామారావు తెలిపారు. ఈమేరకు మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు ఈసందర్భంగా ఖడ్గవలస జంక్షన్‌లోని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్ర హంకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగు తుందన్నారు. ఈమేరకు మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులతోపాటు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు విధిగా హాజరు కావాలని కోరారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు తది తరులు హాజరు కానున్నారని ఎంపీపీ రామారావు పేర్కొన్నారు.

## భావితరాల బంగారు భవిష్యత్తుకు ప్లాస్టిక్ వాడకాన్ని అరికడదాం

### -స్వీట్ ఎన్‌జివో ఈశ్వరరావు వెల్లడి -పాల్గొన్న బిజెపి నాయకులు రాము, అశోక్, సురేష్, తదితరులు

గరుగుబిల్లి , జూలై 7, మేజర్‌న్యూస్: పర్యావరణం పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్వీట్ ఎన్ జి వో ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రములోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పర్యా వరణ్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో పర్యావరణం పరిరక్షణ కోసం, ప్లాస్టిక్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించడం తోపాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ భావితరాల బంగారు భవి ష్యత్తు కోసం ప్లాస్టిక్ వాడకాన్ని అరికడదామని పిలుపునిచ్చారు. పాఠశాల ఆవరణలో ప్రస్తుతం నాటిన మొక్కలు పాడవ్వకుండా ఉండేలా చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మండల బిజెపి అధ్యక్షులు తుమ్మ గుంట శంకర్రావు (రాము) మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత కార్యక్ర మంలో భాగంగా పాఠశాల ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమమును చేపట్టడం జరిగిం దన్నారు. ఈకార్యక్రమంలో కొమ రాడ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి సురేష్, పెద్దిరెడ్డి అశోక్ కుమార్, కలిశెట్టి నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కళాశాల వద్ద తక్షణమే డ్రైనేజీ ఏర్పాటు చేయాలి



నర్సీపట్నం అర్బన్, జూలై 7, మేజర్‌న్యూస్: 28వ వార్డులో పినారిపాలెం ఎబిసి చర్చి ప్రక్కన నివాస ప్రాంతాల మధ్యలోగల మహిళా హాస్టల్ ను వేరే ప్రాంతానికి తరలించాలని, అలా కాని పక్షంలో పక్కాగా డ్రైనేజ్ నిర్మించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వ ) నాయకులు కె.వి.సూర్యప్రభ, ఎల్. గౌరీ మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. ఈరోజు 28వ వార్డులోని నివాస ప్రాంతాల ప్రజలతో కలిసి పీనారిపాలెం జంక్షన్ లో రాస్తారోకో నిర్వహించారు. ఆ సందర్భంగా ఐద్వా నాయకులు ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ హాస్టల్ కు డ్రైనేజ్ సదుపాయం లేకపోవడం వల్ల 400 మంది విద్యార్థులు ఉపయోగించే మురికి నీరు రోడ్లపైకి రావడం వల్ల గత ఎన్నో రోజులుగా నివాస ప్రాంతాల్లో గల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్లపై నీరు నిలవడం ఆ నీటిలో నడవడం వల్ల ప్రజలు అనేక రోగాలకు గురవుతున్నారన్నారు. సంవత్సర కాలంగా ప్రజలు కోరుతున్నా అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. హాస్టల్ బిల్డింగ్ యజమాని పలుకుబడి గలిగిన వ్యక్తి కాబట్టి అధికారులు ప్రజా ప్రతినిధులు ఏ విధమైన చర్యలు తీసుకోలేకపోతున్నారన్నారు. వారం రోజులు వ్యవధిలో సమస్య పరిష్కారం కాకపోతే ఐద్వా ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం బీఎస్పీ నాయకుడు గంగాధర్ మాట్లాడుతూ నివాస ప్రాంతాలలో హాస్టల్ పెట్టడానికి అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారని ప్రశ్నించారు? వారం రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే హాస్టల్ కు తాళం వేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకుడు నాగరాజు, మిడ్ డే మీల్స్ సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న రాజేశ్వరి విశ్రాంత మండలాధికారి ప్రేమాకర్, నివాస ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలకు నూతన కార్యవర్గం ఎన్నిక




భీమునిపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్నత పాఠశాల 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి. రమణ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో 100 సంవత్సరాల ఉత్సవం (గోల్డెన్ జూబిలీ ) జరుపుటకు నిర్ణయించి నూతన కమిటీని ఏర్పటు చేయడము జరిగింది. అధ్యక్షులుగా గాడు అప్పల నాయుడు, ప్రధాన కార్యదర్శిగా మైలపల్లి లక్ష్మణరావు, కోశాధికారిగా పూసర్ల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా బొండా బాలాజీ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మిగత కమిటీలు వేయడానికి సమావేశం తేదీ 14.7.24 ఆదివారం ఏర్పాటు చేయడమైనది. కావున పూర్వ విద్యార్థులు అందరు ఆ సమావేశంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నామని కార్యదర్శి మైలపల్లి లక్ష్మణ రావు అన్నారు. ఈ సమావేశమునకు అవనాపు అప్పలనాయుడు అధ్యక్షత వహించారు. మైలపల్లి షణ్ముఖ రావు ఎన్నికలను నిర్వహించారు. ఈ సమావేశం లో కెవిఎస్ఎన్ మూర్తి (కమాండెంట్), కోట మల్లికార్జునరావు (న్యాయవాది), మాదా పార్వతీశం (న్యాయవాది), తట్టికోట భీమారావు, కె ముత్యాల రావు, పి. రాజేంద్ర ప్రసాద్ వర్మ, రంగదామరావు, బి ఈశ్వరరావు (రిటైర్డ్ ప్రిన్సిపాల్), కనకల సన్యాసి నాయుడు, మృత్యుంజయరావు, తదితరులు హాజరయ్యారు.

## బుజ్జివంతమైన మెగా మెడికల్ క్యాంప్



పరవాడ, జూలై 7, మేజర్‌న్యూస్: తన తండ్రి జ్ఞాపకార్థం విదేశాలలో వైద్య వృద్ధికి చేపట్టిన బాడిచేపరుపల్లికి చెందిన యువ డాక్టర్ ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వాడ చీపురుపల్లి కి చెందిన మాసవరపు సన్ని బాబు కుమార్తె మాసవరపు దేవి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ క్యాంపును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ప్రారంభించగా పలువురు డాక్టర్లు శిబిరానికి హాజరైన రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను అందజేశారు . ఈ శిబిరంలో 800 వందల మంది అనారోగ్య సమస్యలతో డాక్టర్లకు చూపించుకున్నారని అలాగే శిబిరంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 40 మంది స్వచ్ఛంద రక్తదానం చేశారని తెలిపారు. శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 45 మందికి కంటి ఆపరేషన్లు అవసరం అవుతాయని డాక్టర్లు నిర్ధారించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ,పరవాడ మండల పార్టీ తెలుగుదేశం అధ్యక్షులు వియ్యపు చిన్న , వాడ చీపురుపల్లి సర్పంచ్ శివలంక లక్ష్మి ,ఉపసర్పంచ్ కుండ్రపు శ్రీను,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవడంమాకిష్టం కార్యక్రమం

### -గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు

### -అధిక సంఖ్యలో పాల్గొన్న పాఠకులు



గరుగుబిల్లి, జూలై 7, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాల యసంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంను నిర్వహించా రు. పద్యంలు, గద్యంలు మరియు క్రీడా పోటీలను విద్యార్థి లకు నిర్వహించారు. ఈసందర్భంగా శాఖా గ్రంథా లయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు మాట్లా డుతూ గ్రంథాలయాల్లో విద్యా ర్థులకు ఎంతో ఉపయోగపడే పలురకాల పుస్తకాలను సిద్ధం చేశామని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయో గపడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నా యన్నారు. గ్రంథాలయ%శీ%లో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వ హిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయ వంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు చదువుపై ఆసక్తి కలిగిం చేలా పలు కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందన్నారు. ప్రస్తు తం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధు సూదనరావుతెలిపారు. ఈకార్య క్రమంలో పాఠకులు , విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల పరిధిలో సామాజిక తనిఖీలు పూర్తి

### 9న ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక



గరుగుబిల్లి, జులై 7, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీల్లో సామాజిక తనిఖీలు పూర్తయ్యాయని సామజిక తనిఖీ విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ బూక దాసు వెల్లడించారు. ఈమేరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీ పథకం నిధులతో గత ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఈఏడాది మార్చి 31వతేదీ వరకు జరిగిన పనులకు సంబంధించి గ్రామపంచాయతీల పరిధిలో సామాజిక తనిఖీ బృందం సభ్యులు సామాజిక తనిఖీలను పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం సభ్యులు సామాజిక తనిఖీలను పూర్తిచేసిన అనంతరం గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామసభను నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని 25 గ్రామపంచా యతీల పరిధిలో గ్రామసభలు పూర్తికావడంతో ఈనెల 9వతేదీన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ప్రజా వేదిక కార్యక్రమమును నిర్వహిం చడం జరుగుతోందని ఎస్ ఆర్ పి బూక దాసు పేర్కొన్నారు.

## సద్భావ సేవకు సి.డి.యం కమ్యూనిటీ ఫౌండేషన్




చోడవరం, జూలై 7, మేజర్‌న్యూస్: సమాజ సేవకు, సమాజాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు సద్భావ పేరుతో ఆదివారం నూతనంగా కమిటీ ఏర్పాటు చేసినట్లు చోడవరం కమ్యూనిటీ ఫౌండేషన్ ఫౌండర్ కొప్పాక రాజేష్ తెలిపారు. చోడవరం కిరాణా వర్తక సంఘం మీటింగ్ హాలులో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యా, ఉద్యోగ, వ్యాపారస్తులు బాగాస్వాములుగా ఉండి, తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. రాబోయే రోజులలో సద్భావ ద్వారా అందించాల్సిన అనేక సేవా కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్భావ కార్యక్రమానికి తమ యొక్క విలువైన సహాయ, సహకారాలు అందించాలని కోరారు. వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలతోపాటు, సేవ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర లయన్స్‌పై గెలిచిన రాయలసీమ కింగ్స్

విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో రాయలసీమ కింగ్స్ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో కింగ్స్ జట్టు 6 వికెట్ల తేడాతో ఉత్తరాంధ్ర లయన్స్‌పై విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఉత్తరాంధ్ర లయన్స్ 20 ఓవర్లలో 121 స్కోరు చేసి ఆలౌటైంది. చేసింది. ఓపెనర్లు గుల్ఫామ్ సలేహ్ (4), సానబోయిన తరుణ్ (1) నిరాశ పరచడంతో లయన్స్ 1.1 ఓవర్లలో 5/2తో ఆరంభంలోనే కష్టాపడింది. ఈ దశలో పిన్నింటి తపస్వి (14 బంతుల్లో20), సీరం వెంకట రాహుల్ (25 బంతుల్లో 20) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. లయన్స్ స్కోరు 120 పరుగుల మార్కు దాటింది. కింగ్స్ బౌలర్లలో గిరినాథ్‌రెడ్డి 4 ఓవర్లలో (2/23) రెండు వికెట్ల సత్తా చాటగా, బి వినయ్ కుమార్, మహ్మద్ రఫీ కూడా చెరో రెండు వికెట్లు తీశారు. పెన్మెత్స సత్యరాజు, మిద్దె ఆంజనేయులు చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం రాయలసీమ కింగ్స్ 17.3 ఓవర్లలో 122/4 స్కోరు చేసి గెలిచింది.

122 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ కింగ్స్ ఆరంభంలోనే కె. హనీష్‌రెడ్డి (5) ఔటైనా డి.బి.ప్రశాంత్ కుమార్ (36 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 51) అర్ధ సెంచరీతో సత్తా చాటాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన పి. రోషన్ కుమార్ (11 బంతుల్లో 8 ) నిరాశ పరచగా, తన్నేరు వంశీకృష్ణ (29 బంతుల్లో 20), చివర్లో గుత్తా రోహిత్ (19 బంతుల్లో 26 నాటౌట్), గిరినాథ్‌రెడ్డి (9 నాటౌట్) అజేయంగా నిలిచి తమ జట్టును గెలిపించడంలో సహాయపడ్డారు.

## చోడవరంలో రక్తదాన శిబిరానికి విశేష స్పందన



చోడవరం, జులై 7, మేజర్‌న్యూస్: స్వర్గీయ వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా శ్రీకృష్ణ దేవరాయ తూర్పు కాపు యువజన సంక్షేమ సంఘం, ఆర్. కె ,చోడవరం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక ప్రేమ సమాజం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు,చోడవరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జగతా శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం చేసిన రక్తదానం ఆపదలో ఉన్న ఎంతో మందిని ఆదుకుంటుందని, రక్తదానంపై ఎలాంటి అపోహలు వద్దని, రక్తదానం చేయడం వలన మరింత ఆరోగ్యంగా ఉండ వచ్చని, ముఖ్యంగా యువత రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాగా ఈ రక్తదాన శిబిరం ద్వారా 55 యూనిట్ల రక్తాన్ని దాతల నుండి సేకరించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. వందే భారత్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో కాపునాడు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెలుగుల అర్జునరావు, ఆకుల రమేష్, సకురు కోటేశ్వరరావు, స్థానిక పతంజలి యోగా గురు పుల్లటి సతీష్, కొసర తాతారావు, మంతెన సూర్య ,జి .శ్రీను, గోపి, టైపింగ్ నిర్వాహకులు విశ్వనాథ్, స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విన్నర్స్‌గా మూలకుద్దు టీమ్



తగరపువలస, జూలై 7, మేజర్‌న్యూస్: తగరపువలస జీవీఎంసీ ఫస్ట్ వార్డ్ పరిధి సంతపేట ఎస్సీ కాలనీ అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ నెలరోజులుగా జరుగుతుంది. ( క్రీస్తు శేషులు గొర్ల చిరంజీవి గారి జ్ఞాపకార్థం ) ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ కు విన్నర్స్ గా ఫస్ట్ ప్రైజ్ మూలకొద్దు గ్రామానికి 20,000 /-రూపాయలు ప్రైజ్ మనీ అందజేయడం జరిగింది. సెకండ్ ప్రైజ్ రన్నర్స్ కొండపేట ప్రాంతానికి 10,000/- రూపాయలు ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భీమసేన స్టేట్ ప్రెసిడెంట్ రవి సిద్ధార్థ, అంబేద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్, టీడీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ దండి వెంకటేష్ ఆర్గనైజింగ్ శివ, ఈశ్వర్,స్వామి, బాలాజీ,ముఖేష్ ధనుఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగడానికి సహకరించిన సంతపేట ఎస్సీ కాలనీ గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు అందరికీ కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ట్రాఫిక్ ఎస్ఐగా పాపారావు బాధ్యతలు స్వీకరణ



ఆనందపురం, జులై 7, మేజర్‌న్యూస్: ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐగా పి. పాపారావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు విలేకరుల తో మాట్లాడుతూ, ట్రాఫి క్ ఇబ్బందులు లేకుండా ప్రజలందరూ సహకరించాలని, డ్రైవింగ్ చేసేవారు హెల్మె ట్ తప్పనిసరిగా ధరించాలని తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పెషల్ బ్రాంచ్ నుండి అనందపురం వచ్చినట్లు తెలిపారు.

## ఘనంగా సుదర్శనహోమంలు

### పాల్గొన్న పలుప్రాంతాలకు చెందిన భక్తులు



గరుగుబిల్లి, జూలై 7, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హెూమములు కార్యక్రమమును ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హోమములు జరిపించుకున్నారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హెూమములు కార్యక్ర మంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త, అసంఖ్యా క దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ పర్యవేక్షణ లో రుత్వికులు సత్తె నరసింహాచార్యులు సుదర్శన హెూమంలు కార్యక్రమమును నిర్వ హించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హెూమములు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

## బాధ్యతలు చేపట్టిన 'కింజరాపు'

### విశాఖ ఎస్బీ ఏసీపీగా విధుల్లో చేరిన ప్రభాకర్



విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్: విశాఖ సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా కింజరాపు ప్రభాకర్ బాధ్యతలు చేపట్టారు. 1991వ బ్యాచ్‌కు చెందిన ఆయన ఏలూరు డీటీసీ డీఎస్పీగా పని చేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ప్రభాకర్ గతంలో ఇక్కడ పలు హెూదాల్లో విధులు నిర్వహించారు. ఇదిలా ఉంటే గత ప్రభుత్వం ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఐదేళ్ల పాటు దూరంగా ఉంచింది. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా తన పని తాను చేసుకుపోయే ప్రభాకర్ లాంటి వ్యక్తుల్ని వైసీపీ దూరం చేయడంపై సహచర పోలీస్ అధికారులు అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు ఆయన్ను ఎన్నికల సమయంలో కూడా ఏలూరులోని పోలింగ్ కేంద్రాల వద్ద వాహనాల క్రమబద్ధీకరణ అధికారిగా వేశారు. అయినా విధి నిర్వహణలో ఆయనెక్కడా రాజీ పడలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాకే ఆయన్ను విశాఖకు బదిలీ చేశారు. ఆదివారం తొలుత ప్రభాకర్..పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్జీని మర్యాద పూర్వకంగా కలుసుకుని, అనతరం 10.30గంటల సమయంలో కమిషనరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు.